మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 49 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada

శుక్రవారం 03 మే 2024

## భాజపాకు ఓటేస్తే రాజ్యాంగాన్నిమార్చి, రిజర్వేషన్లు రద్దు చేస్తారు

- తస్మాత్ జాగ్రత్త : సీఎం రేవంత్ - రిజర్వేషన్లు ఉండాలంటే..కాంగ్రెస్ గెలవాలి
- ఆదివాసులపై బీజేపీకి ప్రేమలేదు - పోడు భూముల పరిష్కారంలో కేసీఆర్ నిర్లక్ష్యం
- తుమ్మిడిహట్టినీ నిర్లక్ష్యం చేశాడు - ఆదివాసీ మహిళ సుగుణకు టిక్కెట్ ఇచ్చాం
- టిక్కెట్ ఇవ్వకుండా సోయం బాపూరావుకు అవమానం

– ఆదిలాబాద్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ 2లో..

## నేడు తెలంగాణ కాంగ్రెస్ ప్రత్యేక మేనిఫెస్టో

- గుజరాత్ పెత్తనం.. తెలంగాణ ఆత్మగౌరవం నినాదమే ఎజెండా
- ఎన్నికల్లో కొత్త ఎత్తుగడలు..
- వ్యూహాలతో సీఎం రేవంత్
- మోడీకి సవాళ్లు విసురుతున్న ముఖ్యమంత్రి



2లో..

# మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

## - పంద్రాగస్టుకు సిద్దిపేటకు స్వాతంత్ర్యం వస్తుంది..

- నెహ్రూ, ఇందిర వల్లే మెదక్‌కు వేలాది పరిశ్రమలు వచ్చాయి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడానికి మెదక్ జిల్లాలో ఎవరూ లేరా?
- ముదిరాజ్‌కు మంత్రి పదవి ఇస్తాం - సిద్దిపేటలో ఎన్నికల ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి

సిద్ధిపేట (ప్రజా మంటలు): బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడానికి మెదక్ జిల్లాలో ఎవరూ లేరా అంటూ సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆరునూరైనా మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని సూచించారు. సిద్దిపేటలో నిర్వహించిన రోడ్ షోలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్, హరీశ్‌రావులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆరునూరైనా మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. మెదక్‌లో కాంగ్రెస్ గెలవబోతోందంటే కార్యకర్తలే కారణమని అన్నారు. సిద్దిపేటను 45 ఏళ్ల నుంచి పాపాల భైరవుల్లా మామ, అల్లుడు పట్టిపీడిస్తున్నారని ధ్వజమెత్తారు. మామ, అల్లుడి నుంచి సిద్దిపేటకు విముక్తి కల్పించటానికే వచ్చానని ప్రకటించారు. సిద్దిపేటలో నిర్వహించిన ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.నెహ్రూ, ఇందిర వల్లే వేలాది పరిశ్రమలు మెదక్‌కు వచ్చాయని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మెదక్ లోక్‌సభ స్థానం నుంచి ఇందిరా ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. మిగతా 2లో..



## అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు.. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జి అరెస్ట్

- మరో ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు 2లో..



## రాహుల్‌ను పాకిస్తాన్ ప్రధాని చేయాలని చూస్తోంది

### ప్రధానమంత్రి నరేంద్రమోదీ



గాంధీనగర్ 7(ప్రజా మంటలు): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై పాకిస్థాన్ మాజీ మంత్రి ప్రశంసలు కురిపించడం చర్చనీయాంశమైంది. దీనిపై భాజపా నేతలు తీవ్రంగా విమర్శలు గుప్పించారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందిస్తూ.. హస్తం పార్టీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో..



## భాజాపా కనుసన్నల్లో ఈసీ

- రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోంది
- మా ఫిర్యాదులపై మాత్రం పట్టింపు లేదు
- రేవంత్ భాషపై ఫిర్యాదు చేసినా చర్యల్లేవ్
- కేసీఆర్ బస్సుయాత్రతో కాంగ్రెస్,బీజేపీల్ల దడ
- అందుకే ఆగమేఘాలమీద ప్రచారంపై నిషేధం
- మీడియా సమావేశంలో కెటిఆర్ 2లో..

## కవితకు మరోమారు నిరాశే

### - బెయిల్‌పై తీర్పు మే 6కు వాయిదా



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును మే 6కి వాయిదా వేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ కవిత బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న వెలువరిస్తామని జడ్జి కావేరి బవేజా గురువారం ప్రకటించారు. కాగా ఇదివరకే కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. ఏప్రిల్ 22న తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. గురువారం జైలా లేదా బెయిలా అనేది తేలుతుందని అంతా భావించారు. కానీ కవితను నిరాశకు గురిచేస్తూ తీర్పును మరోసారి కోర్టు వాయిదా వేసింది.మహిళగా కవిత బెయిల్‌కు అర్హురాలని, అరెస్ట్ నుంచి విచారణ వరకు కవితకు వ్యతిరేకంగా ఎటువంటి మిగతా2లో..

## 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం’

- ఇప్పుడు రాజ్యాంగం, రిజర్వేషన్లపై పడ్డారు
- మోడీ ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు
- కాంగ్రెస్ అగ్రనేత సంచలన ఆరోపణ

### లక్షల ఉద్యోగాలు ఊడగొట్టారు



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బడుగు, మిగతా 3లో..

## బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదు

### బీజేపీ రిజర్వేషన్ల రద్దు ముమ్మాటికీ నిజం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట (ప్రజా మంటలు): మళ్లీ బీజే అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా మోతెలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా కలిసి మెలిసి ఉంటున్న భారతీయుల మధ్య బీజేపీ చిచ్చు పెడుతున్నది.మతవిద్వేషాలు రెచ్చగొడుతూ ఆ పార్టీ అధికారంలోకి రావాలని మిగతా 3లో..

## ప్రజా నాడి




# మేలో అంతుకుమించి మంటలే..

## - ఈ నెలలో మరింత వేడి తప్పదు - తెలంగాణలో హీట్‌వేవ్



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఈ ఏడాది ఏప్రిల్ ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యాయి. మేలో అంతుకుమించి అన్నట్లుగా ఉండనున్నాయి. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే. 1901 తర్వాత తొలిసారిగా ఏప్రిల్ ఉష్ణోగ్రతలు భారీగా రికార్డయ్యాయి. దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఏప్రిల్‌లో వడగాలులు కొనసాగాయి. మే నెలలోనూ ఎండలు, వడగాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు చాలా ప్రాంతాల్లో మరింత పెరిగే అవకాశాలున్నాయని, 11 రోజుల పాటు వడగాలులు వీచే అవకాశాలున్నాయని అంచనా వేసింది. ఇప్పటికే 2023 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డులకెక్కింది. భారత వాతావరణ విభాగం డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్ర మాట్లాడుతూ ఏప్రిల్ 5 నుంచి 7 వరకు, 15 నుంచి 30 వరకు వడగాలులు వీచినట్లు తెలిపారు. సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత 31 డిగ్రీలుగా నమోదైందని తెలిపారు. ఏప్రిల్ మాసంలో తూర్పు, ఈశాన్య భారతంలో సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత 28.12 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని పేర్కొన్నారు. 1901 తర్వాత ఆయా ప్రాంతాల్లో ఏప్రిల్ ఇంత కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదవడం ఇదే తొలిసారి. 1980 నుంచి దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంగా మారాయన్నారు. దక్షిణ రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, విదర్భ, మరాఠ్వాడా, గుజరాత్ ప్రాంతాల్లో మేలో 8-11 రోజుల పాటు వేడి తరంగాలు ఉండవచ్చని మహాపాత్ర చెప్పారు. రాజస్థాన్, తూర్పు మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఇంటీరియర్ ఒడిశా, గంగా పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక, తెలంగాణలోని మిగిలిన ప్రాంతాల్లో ఐదు నుంచి ఏడు రోజుల వరకు మిగతా 2లో..

# మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

అక్రమంగా ఫామ్‌హౌజ్‌లు కట్టుకున్నవాళ్లు కావాలా అంటూ సీఎం ప్రశ్నించారు. సిద్దిపేట గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరకుంటే శాశ్వతంగా బానిసత్వం వస్తుందని హెచ్చరించారు. ఇక్కడ పోటీ చేయాలంటే పోలీసుల చేత కేసులు పెట్టిస్తారన్నారు. వెంకట్రామి రెడ్డి నగదు చూసే మామ, అల్లుడు టికెట్ ఇచ్చారని ఆరోపణలు చేశారు. కలెక్టర్‌గా ఉన్నప్పుడు వెంకట్రామిరెడ్డి వందల ఎకరాలు కొల్ల గొట్టారని విమర్శించారు. నిజాం దగ్గర ఖాసీం రిజ్వీ మాదిరి కేసీఆర్‌కు వెంకట్రామిరెడ్డి అలాగా అని అన్నారు. "కరీంనగర్‌కు చెందిన వ్యక్తిని మెదక్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నిల బెట్టడానికి మెదక్ జిల్లాలో ఎవరూ లేరా? సిద్దిపేటలో మీటింగ్ పెడితే ఎవరూ రారేమోనని మా నేతలు అన్నారు. మె?ట్టమె? దటిసారిగా గడీలను బద్ధలు కొట్టే అవకాశం వచ్చింది. సిద్దిపేట ప్రజలు ఎన్నో అక్రమ కేసులు ఎదుర్కొన్నారు. సిద్దిపేట పౌరుల పౌరుషాన్ని చూశాక నాకు సంపూర్ణమైన నమ్మకం కలిగింది. మెదక్ లోక్‌సభలో నీలంమధు లక్ష మెజార్టీతో గెలుస్తారు. సిద్దిపేటలో కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ వస్తుంది. ఒక్కో కాంగ్రెస్ కార్యకర్త వందమందితో సమానం. ప్రధాని మోదీ తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చారు." అని అన్నారు. ముఖ్య మంత్రి ముదిరాజ్‌కు మంత్రి పదవి ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని అన్నారు. అద్దంకి దయాకర్‌కు పెద్దపదవి ఇవ్వాలని ఆగాను, దయాకర్‌కు మంచి పదవి ఇచ్చే బాధ్యత తనది అని సీఎం రేవంత్ తెలిపారు. కొమరవెల్లి మల్లన్న సాక్షిగా పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తామని మాటిచ్చారు. సిద్దిపేట శనీశ్వరరావును పాతాళానికి తొక్కే బాధ్యత తనది అని రేవంత్ స్పష్టం చేశారు. పంద్రాగస్టు నాడు సిద్దిపేటకు స్వాతంత్ర్యం రాబోతోందని చెప్పారు. హరీశ్‌రావు రాజీనామా చేశాక, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తామని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో సీఎంతో పాటు మంత్రి కొండా సురేఖ, కోదండరాం, అద్దంకి దయాకర్ పాల్గొన్నారు. బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుంచి ఓల్డ్ బస్టాండ్ వరకు సీఎం రేవంత్ రెడ్డి ర్యాలీ జరిగింది.

# వలసదారులే అమెరికా బలం - బైడెన్

**వాషింగ్టన్ (ప్రజా మంటలు):**



అమెరికా ఆర్థిక వ్యవస్థ బలపడడంలో విదేశాల నుంచి వస్తున్న వలసదారులది ముఖ్య పాత్ర అని అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు.వలసవిధానాన్ని ప్రోత్సహించని దేశాల్లో వృద్ధి నెమ్మదిగా సాగుతోందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు.చైనా, జపాన్, భారత్ వంటి దేశాలు వలసదారులను ఆహ్వానించే విషయంలో వెనకబడ్డాయని బైడెన్ అభిప్రాయపడ్డారు. అందుకే ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అమెరికా ఎప్పుడూ విదేశీయులను సాదరంగా ఆహ్వానిస్తుందని చెప్పారు. ఆసియా అమెరికన్లు సహా అక్కడ స్థిరపడ్డ విదేశీ కమ్యూనిటీలు ఏర్పాటు చేసిన విరాళాల సేకరణ కార్యక్రమంలో బైడెన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.2024లో వార్షిక ప్రాతిపదికన అనేక దేశాల వృద్ధి కుంటుపడుతుందని 'అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఎఓఈ)' గత నెల విడుదల చేసిన ఓ నివేదికలో అంచనా వేసింది. జపాన్ 0.9 శాతం, భారత్ 6.8 శాతం చొప్పున వృద్ధిని నమోదు చేస్తాయని తెలిపింది. అమెరికా మాత్రం 2023లో 2.5 శాతం వృద్ధిని నమోదు చేయగా.. 2024లో అది 2.7 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది. విదేశాల నుంచి వస్తున్న వలసదారుల వల్ల దేశ శ్రామిక శక్తి పెరగడమే అందుకు దోహదం చేస్తున్నట్లు పలువురు ఆర్థికవేత్తలు విశ్లేషించారు.రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో తన ప్రత్యర్థి అయిన డొనాల్డ్ ట్రంప్‌ను వలసదారుల వ్యతిరేకిగా బైడెన్ అభివర్ణించారు. చైనా, రష్యాలను ఎదుర్కోవడానికి జపాన్, భారత్ వంటి దేశాలతో బంధాన్ని మరింత బలపర్చేందుకు తాను కృషి చేస్తున్నట్లు వివరించారు.

# భారీగా డ్రగ్స్ పట్టివేత

## - పక్కా సమాచారంతో కాటేదాన్‌లో స్వాధీనం చేసుకున్న పోలీసులు

**రంగారెడ్డి (ప్రజా మంటలు):**

జిల్లాలో ఎక్సైజ్ పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో రైడ్ చేశారు. ఈ రైడ్ లో భారీగా డ్రగ్స్ ను గుర్తించి సీజ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ లోని బాబూల్ రెడ్డి నగర్ లో ఓ గోదాంలో డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నట్టు పోలీసులకు పక్కా సమాచారం అందింది. విషయం తెలుసుకున్న శంషాబాద్ ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేశారు. ఈ తనిఖీల్లో రూ. 1 కోటి 60 లక్షల విలువ చేసే నల్ల మందు గుర్తించారు. కాటేదాన్ అడ్డాగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్టు నిర్ధారించారు. రాజస్థాన్ నుండి హైదరాబాద్ కు నల్ల మందు స్మగ్లింగ్ చేస్తున్నట్టు గుర్తించారు. నల్ల మందును వివిధ బ్రాండ్స్ కు సంబంధించిన కవర్స్ లో ప్యాకింగ్ చేసి రాష్ట్రం అంతా సరఫరా చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఇద్దరు అరెస్ట్ కాగా వారి వద్ద నుండి ఓ బొలెరో వాహనం, 10 మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. ఔఆఖా యాక్ట్ కింద కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. డ్రగ్స్ పై మరింత దర్యాప్తు చేస్తామని అన్నారు.

# భాజపాకు ఓటేస్తే రాజ్యాంగాన్నిమార్చి, రిజర్వేషన్లు రద్దు చేస్తారు

## - తస్మాత్ జాగ్రత్త : సీఎం రేవంత్



**ఆసిఫాబాద్(జనంసాక్షి):**

రిజర్వేషన్ల రద్దు, రాజ్యాంగం మార్పుపై మాట్లాడుతున్నానన్న కారణంతోనే తనపై కేసులు పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ పాలనలో 200 కేసులు పెట్టినా భయపడలేదని, మోదీ నన్ను బెదిరించగలరా?అని ప్రశ్నించారు. దిల్లీ సుల్తాన్‌లు తెలంగాణపై దాడి చేయాలనుకుంటున్నారని, వారి ఆటలు ఇక్కడ సాగనివ్వబోనని అన్నారు. భాజపా కుట్రలను అడ్డుకుంటామన్నారు. తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డే ఇచ్చిందని వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రేవంత్ ప్రసంగించారు."పోడు భూముల సమస్యలపై కేసీఆర్ దృష్టి పెట్టలేదు. కేంద్ర మంత్రివర్గంలో గోండులకు భాజపా స్థానం ఇవ్వలేదు. తొలిసారిగా ఆదిలాబాద్ ఎంపీ టికెట్‌ను మహిళకు కేటాయించాం. ఆదిలాబాద్‌లో సీసీఐ మూతపడినా.. కేసీఆర్, మోదీ పట్టించుకోలేదు. మోదీ, కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉన్నా ఆదిలాబాద్‌కు ఏమీ చేయలేదు. బలహీనవర్గాల కులగణన చేస్తున్నాం. అప్పుడే బీసీలకు రిజర్వేషన్లు పెంచగలుగుతాం. రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆరెస్సెస్ ప్రయత్నిస్తోంది.1881 నుంచి ప్రతి పదేళ్లకు ఒకసారి దేశంలో జనాభా లెక్కలు జరుగుతున్నాయి. 2021లో జనగణన చేయాల్సి ఉన్నా.. అమిత్‌షా కుట్ర చేసి ఆపించేశారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే అజెండాతోనే 2021లో జనగణన చేయలేదు. రిజర్వేషన్లు రద్దు చేయాలంటే పార్లమెంట్‌లో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి, 50 శాతం రాష్ట్రాలు ఒప్పుకోవాలి. భాజపాకు 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోంది. దీని కోసమే 8 రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వాలను పడగొట్టారు. భాజపాకి వేసే ప్రతి ఓటు.. రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది. రాజ్యాంగాన్ని సమూలంగా మార్పు చేయాలని భాజపా చూస్తోంది" అని రేవంత్ ఆరోపించారు.

**ఆదివాసులపై బిజెపికి ప్రేమలేదు**

ఆదివాసులపై బీజేపీకి ప్రేమ లేదని, వారిపై వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో సోయంబాపు రావు ఎంపీగా గెలిపిస్తే బీజేపీ ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆదివాసుల పట్ల బీజేపీకి ప్రేమ ఉంటే ఇక్కడి ఎంపీకి ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని నిలదీశారు. చివరికి సోయం బాపురావుకు బీజేపీ టికెట్ ఇవ్వకుండా అవమా నించిందని ధ్వజమెత్తారు. ఆసిఫాబాద్‌లో గురువారం రేవంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ పాల్గొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 'జనజాతర' భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పేదోళ్లను బీజేపీ అభ్యర్థి గొడం నగేష్ అవమానిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు జిల్లా అభివృద్ధికి ఏం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి సారిగా ఆదివాసీ మహిళకు ఎంపీగా అవకాశం ఇచ్చిందని తెలిపారు. మహిళలంతా కలిసి సుగుణను ఎంపీగా గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆదిలాబాద్ పార్లమెంట్‌లో సాగునీరు, పోడు భూముల సమస్య ఉందని చెప్పుకొచ్చారు. తుమ్మడిహట్టి ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. సీసీఐ మూతపడితే కేసీఆర్, మోదీ పట్టించుకోలేదని మండిపడ్డారు. జిల్లాలో చాలా వనరులు ఉన్నా.. ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. 3నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు కులగనణ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలియచేశారు. బీజేపీ పార్టీపై విమర్శలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో రాజ్యాంగాన్ని మర్చేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ దేశంలో ఉన్న రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని విమర్శించారు. అందుకే 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు చేయలేదని తెలిపారు. రిజర్వేషన్లు రద్దు చేయాలన్న రహస్య ఒప్పందం నడిచిందని అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 8 రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని అన్నారు. ఓటు వేసి రిజర్వేషన్ ను రద్దు చేయించుకుంటారా అని ప్రజలను అడిగారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలన్న కుట్ర బీజేపీ చేస్తుందని ఆరోపించారు. ఇవి మాట్లాడితే తనపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తుందని రిజర్వేషన్లు ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. కేసీఆర్ మోదీ తెలంగాణకు ఏం చేయలేదని ఆరోపించారు. సోయం బాపూరావును ఎంపీగా గెలిపిస్తే ఆదిలాబాద్ కు ఏం ఇచ్చారని ప్రశ్నించారు. ఆదిలాబద్ పార్లమెంట్ సీటును ఏ పార్టీ కూడా ఇంత వరకు మహిళకు ఇవ్వలేదని ఫస్ట్ టైం సోనియా గాంధీ ఆత్రం సుగుణకు ఇచ్చారని ఆమెను భారీ మెజారిటీతోని గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోను ఐదు గ్యారెంటీలు అమలు చేశామని తెలిపారు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# రాహుల్‌ను పాకిస్తాన్ ప్రధాని చేయాలని చూస్తోంది- మోదీ



కాంగ్రెస్ యువరాజు కోసం పాక్ నేతలు ప్రార్థిస్తున్నారని ఆరోపించారు. వారి మధ్య బంధం తేటతెల్లమైందని అన్నారు గుజరాత్‌లోని ఆనంద్ ప్రాంతంలో మోదీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై పాక్ ప్రశంసల అంశాన్ని ప్రస్తావించారు. "దేశంలో కాంగ్రెస్ నానాటికీ బలహీనపడుతోంది. ఇక్కడ ఆ పార్టీ అస్థిత్వాన్ని కోల్పోతుంటే.. అక్కడ పాకిస్థాన్ కన్నీళ్లు పెట్టుకుంటోంది. కాంగ్రెస్ యువరాజును (రాహుల్‌ను ఉద్దేశిస్తూ) భారత ప్రధానిని చేయాలని దాయాది తహతహలాడుతోంది. ఆ పార్టీ పాక్‌కు అభిమాని అని మనకు తెలుసు. ఇప్పుడు వారి మధ్య భాగస్వామ్యం పూర్తిగా బయటపడింది" అని మోదీ దుయ్యబట్టారు."భారత్‌లో బలహీన ప్రభుత్వం ఉండాలని మన శత్రువులు కోరుకుంటున్నారు. 26/11 ముంబయి దాడుల నాటి ప్రభుత్వం, 2014కు ముందున్న సర్కారు మళ్లీ అధికారంలోకి రావాలని ఆశపడుతున్నారు. అందుకే కాంగ్రెస్ కోసం పాక్ నేతలు ప్రార్థిస్తున్నారు" అని మోదీ మండిపడ్డారు.పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన ఫవాద్ హుస్సేన్ ఇటీవల తన సోషల్ మీడియా ఖాతాలో రాహుల్ గురించి ఓ పోస్ట్ పెట్టారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత ప్రసంగించిన వీడియోను షేర్ చేసి.. 'రాహుల్ ఆన్ ఫైర్' అని రాసుకొచ్చారు. దీనిపై భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. "పాక్ మాజీ ప్రధాని రాహుల్‌ను ప్రమోట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ దేశంలో పోటీ చేయాలనుకుంటోందా? మేనిఫెస్టో దగ్గర నుంచి ఈ ప్రశంసల వరకు హస్తానికి దాయాదితో ఉన్న స్నేహం మరింత స్పష్టమైంది" అని భాజపా ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ విమర్శించారు.

# కవితకు మరోమారు నిరాశే

## - బెయిల్‌పై తీర్పు మే 6కు వాయిదా



ఆధారాలు లేవని వాదనలు కవిత తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ పార్టీకి స్టార్ క్యాంపైనర్‌గా ఉన్నందున ఎన్నికల్లో ప్రచారం కోసం బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసులకు అరెస్ట్ అవసరం లేదని, కవిత అరెస్టుకు సరైన కారణాలు లేవని, మహిళగా ఆరోగ్యపరమైన కారణాలు పరిగణలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కవిత న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. లిక్కర్ కేసులో కవిత కీలక వ్యక్తిగా ఉన్నారని సీబీఐ తరపు లాయర్లు వాదించారు. ఈ కేసుకు సంబంధించి చాలా విషయాలు కవితకు తెలుసునని, ఇతరులు ఇచ్చిన స్టేట్‌మెంట్స్, ఆధారాలపై ఆమెను విచారించినా నిజాలు చెప్పడం లేదని కోర్టుకు సీబీఐ న్యాయవాదులు తెలిపారు. హై పొలిటికల్ పవర్ ఉన్న కవిత ఈ కేసు దర్యాప్తును ఆధారాలు సాక్ష్యాలను ప్రభావితం చేయగలరని బెయిల్ ఇవ్వొద్దని సీబీఐ వాదించింది. ఇంతకు ముందు ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, కే కవిత జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 7వ తేదీ వరకు పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 15న ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# భాజాపా కనుసన్నల్లో ఈసీ - మీడియా సమావేశంలో కెటిఆర్



**హైదరాబాద్, (ప్రజా మంటలు):**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న మోదీకి, అమిత్ షాకు నోటీసులు జారీ చేయరు. కానీ ఆవేదనతో మాట్లాడిన కేసీఆర్‌కు మాత్రం నోటీసులు జారీ చేసి, 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం విధించారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభంతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెల్లో దడ పుట్టిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ఆ రెండు పార్టీలు ఓర్వలేకపోతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే మోడీ,రేవంత్ ఒక్కటై ఇసితో నిషేధం విధించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన పరుష పదజాలం మీద ఎన్నికల సంఘానికి 8 ఫిర్యాదులు ఇచ్చాం. కానీ చర్యల్లేవు. కేసీఆర్‌ను ఉరితీస్తాం.. లాగుల తొండలు వదులుతాం.. ముడ్డి మీద డ్రాయర్ కూడా ఉండదు.. కేసీఆర్ తల నరకండి.. కేసీఆర్ తల తెగ్గోయండి అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ మాటలు ఎన్నికల సంఘానికి నీతిసూక్తులు, సుభాషితాల్లాగా వినబడుతున్నట్లుంది. ఈ మాటలు ఈసీకి వినిపించవు. అదే కేసీఆర్ నేతన్నలు, రైతుల పక్షాన మాట్లాడితే గట్టిగా ఒక్క మాట మాట్లాడితే.. 48 గంటల నిషేధం విధించారు అని కేటీఆర్ తెలిపారు. బడా భాయ్.. చోటా భాయ్ కన్నుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం పని చేయకపోతే.. తామిచ్చిన 27 ఫిర్యాదులపై స్పందించాలి. రేవంత్ మీద 8, మరో 19 ఫిర్యాదులు మిగతా పార్టీ నాయకులు, వారి వైఖరి మీద ఈసీకి ఫిర్యాదు చేశాం. ఒక్కటంటే ఒక్కదాని మీద కూడా చర్య లేదు. కొండా సురేఖకు మందలింపు తప్ప ఒక్కటంటే ఒక్క చర్య లేదు. వారి ప్రచారాన్ని నిషేధించలేదు. కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించగానే కాంగ్రెస్‌కు, బీజేపీకి దడ పుట్టింది. స్టేట్‌లో ఇంటెలిజెన్స్ రిపోర్ట్, కేంద్రంలో ఐబీ రిపోర్టు ఎప్పటికప్పుడు ఇస్తున్నాయి. కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మంచి స్పందన వస్తుందని ఆ పార్టీలకు కంటగింపుగా మారింది. 2014లో బడా భాయ్ చేసిన మోసం, 2023లో చోటా భాయ్ చేసిన మోసాన్ని పూసగుచ్చినట్టు ప్రజలకు వివరిస్తుంటే.. తట్టుకోలేక ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇది ఒక పన్నాగం అనేది పార్టీ స్థిరమైన అభిప్రాయం అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రకు జనస్పందన చూసిన తర్వాత రెండు పార్టీలకు నిద్ర పట్టడం లేదు. 8 -12 సీట్లు బీఆర్ఎస్‌కు వస్తున్నాయని సర్వేలు వస్తున్నాయి. మొన్నటి దాకా బీఆర్ఎస్‌ను ఒక్క సీటు కూడా గెలవనివ్వం అని అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర తర్వాత వస్తున్న స్పందనను జీర్ణించుకోలేక ఇద్దరు కూడబలుక్కొని కేసీఆర్‌ను ప్రజల వద్దకు వెళ్లనీయకుండా ఆపడం అప్రజాస్వామిక చర్య. ప్రజలు దీనికి ఓటుతోనే సమాధానం చెప్తారని అనుకుంటున్నాను అని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి ఇంకా చండాలంగా మాట్లాడారు. ఆ మాటలు మేం అనేందుకు సిగ్గు అనిపిస్తుంది. ఆయన మాటలపై ఫిర్యాదు చేస్తే.. గోడకు చెప్పుకున్నట్టే ఉంది కానీ ఈసీ నుంచి స్పందన లేదు. కానీ కేసీఆర్ పట్ల రాకెట్ వేగంతో స్పందించి నిషేధం విధించారు. మీది నిజంగా స్వయం ప్రతిపత్తి సంస్థ అయితే.. ఎందుకు మోదీ మీద చర్యల్లేవు. మోదీకి నోటీసులు ఇవ్వాలంటే ఎందుకు వణికి చచ్చిపోతున్నారు.

నడ్డాకు ఎందుకు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి విషయంలో మీ గొంతు ఎందుకు పెగడలం లేదు..? 48 గంటల పాటు కేసీఆర్ ప్రచారాన్ని నిషేధించొచ్చు కానీ కేసీఆర్ తయారు చేసిన సైన్యాన్ని మీరు అడ్డుకోలేరు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న మోదీకి, అమిత్ షాకు నోటీసులు జారీ చేయరు. కానీ ఆవేదనతో మాట్లాడిన కేసీఆర్‌కు మాత్రం నోటీసులు జారీ చేసి, 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం విధించారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలో, దేశంలో ఉన్న పరిస్థితులు చూస్తుంటే.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, వారు తీసుకున్న నిర్ణయాలు దానికి అనుగుణంగా జరిగిన నియామకాలు, స్వయం ప్రతిపత్తి సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని ఆటాడిస్తున్నట్లు స్పష్టమవుతుంది. చివరకు ఎన్నికల కమిషన్ కూడా బీజేపీ కనుసన్నల్లో నడుస్తోంది. ఇందులో ఎలాంటి రెండో ఆలోచన, అభిప్రాయం తమకు లేదు. దేశంలో బీజేపీ వాళ్లు జాతులు, మతాల ఆధారంగా.. ప్రధాని, హోం మంత్రి మత వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన, విద్వేషాన్ని రెచ్చగొట్టేలా దారుణమైన వ్యాఖ్యలు చేసినా, ప్రత్యర్థ పార్టీలను బీజేపీ నాయకులు బండబూతులు తిడుతున్నా.. వాళ్ల బీజేపీ4ఇండియా అఫిషియల్ ట్విట్టర్ ముస్లింలపై విషం చిమ్ముతూ.. ప్రచారం చేస్తున్నా ఒక్క చర్య లేదు. కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి నోటీసులు జారీ చేయలేదు అని కేటీఆర్ తెలిపారు. ఇటీవలే మోదీ దారుణంగా మాట్లాడారు. ఈ దేశంలో ముస్లింలే ఎక్కువ పిల్లలు కంటారని, వేరే వారు అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు దోచి, పంచి పెడుతారని ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే దాదాపు 25 వేల మంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. కానీ కనీసం మోదీకి నోటీసు కూడా ఇవ్వలేదు. చర్యలు తీసుకోవడం లేదు. మోదీకి భయపడ్డ ఎన్నికల సంఘం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు నోటీసులు జారీ చేశారు. మోదీ వ్యాఖ్యలపై నడ్డా జవాబు ఇవ్వాలని తలాతోక లేని నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుంది అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎన్నికల్లో దేవుడిని, మతాన్ని ఇన్‌వాల్వ్ చేయడం నేరం. అమిత్ షా శ్రీరాముడి బొమ్మ పట్టుకుని ఎన్నికల ప్రచారం చేశారు. దీనిపై కూడా ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. అయినా ఉలుకు పలుకు లేదు. బీజేపీ అభ్యర్థి అరుణ్ గోవిల్ గతంలో రామాయణం సిరీయల్‌లో రాముడి పాత్ర పోషించారు. ఆయన రాముడి ఫొటోతో ప్రచారం చేశారు. చర్య, నోటీసులు లేవు. బీజేపీ4 ఇండియా అఫిసియల్ ట్విట్టర్‌లో రాముడి ఫోటో పెట్టి మీ ఓటును బీజేపీకి వేయాలని ప్రేరేపిస్తున్నారు. మోదీ విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసినా, హోం శాఖ మంత్రి రాముడి ఫొటో పట్టుకుని ఓట్లు అడిగానా ఉలుకు పలుకు లేదు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, హిందూ ముస్లింలను విడదీసేలా బీజేపీ4ఇండియా దాడి చేసినా ఎన్నికల కమిషన్ మేల్కోవడం లేదన్నారు కేటీఆర్.

# నేడు కాంగ్రెస్ తెలంగాణ ప్రత్యేక మేనిఫెస్టో

**- గుజరాత్ పెత్తనం..తెలంగాణ ఆత్మగౌరవం నినాదమే ఎజెండా**

**- ఎన్నికల్లో కొత్త ఎత్తుగడలు..వ్యూహాలతో సీఎం రేవంత్**

**- మోడీకి సవాళ్లు విసురుతున్న ముఖ్యమంత్రి**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్నారు. అదీ గుజరాత్ పెత్తనం ఏంటన్నదానిపైన. ఇటీవల ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో నాగడ్డపై వచ్చి..నన్నే బెదరిస్తారా అంటూ హూంకరించారు. ఇకపోతే తెలంగాణలో బిజెపితో పరమాదం ఉందని గుర్తించిన రేవంత్ రెడ్డి దానిని ఎదుర్కొనేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. అందుకే ఢిల్లీ పోలీసుల కేసుతో బిజెపిని ఇరుకున పెట్టేందుకు ఘాటుగానే స్పందిస్తున్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణకు ప్రత్యేక మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేయనుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి దీన్ని ఆవిష్కరించనున్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే.. రాష్ట్రానికి ఏం చేస్తామనేదాన్ని ఆయన వెల్లడించనున్నారు. విభజన హామీల అమలు, ప్రత్యేక కారిడార్లు, ఇంటర్నేషనల్ స్కూళ్లు తదితర అంశాలకు ఇందులో చోటు కల్పించనున్నట్లు సమాచారం. ఇప్పటికే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ 'న్యాయ్ పత్ర' పేరుతో మ్యానిఫెస్టోను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరిగే మేలు ఏమిటన్నది చెప్పబోతున్నారు. అలాగే బిజెపి పదేళ్లుగా తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డని ప్రచారం చేస్తున్నారు. అంతేగాకుండా 'గుజరాత్ ఆధిపత్యానికి.. తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరు ఇదని అన్నారు. కుట్రలకు పాల్పడుతున్న భాజపాకు నిజాం, రజాకార్లకు పట్టిన గతే పడుతుంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటుగానే హెచ్చరిస్తున్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన జనజాతర సభలో, చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని లింగంపల్లిలో, మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలోని మూసాపేట, కూకట్‌పల్లిలలో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. ఆయా చోట్లా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. 'ఈ సారి జరిగే లోక్‌సభ ఎన్నికలు ఆషామాషీవి కావు. గతంలోకంటే భిన్నమైన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. 400 సీట్లు గెలవడం ద్వారా రిజర్వేషన్లను ఎత్తివేసి అదానీ, అంబానీల కు దేశాన్ని అమ్మాలని భాజపా కుట్ర చేస్తోంది. ఊరూరా బీసీ, ఎస్సీ, ఎస్టీలను జాగృతం చేస్తున్నానని.. పగబట్టి నన్ను అత్యవసరంగా అరెస్టు చేయాలని దిల్లీలో కేసు పెట్టారు. ఒకవేళ నేను మాట్లాడింది తప్పయితే.. తెలంగాణకు చెందిన బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, కిషన్‌రెడ్డిలు ఇక్కడి పోలీసు స్టేషన్లలో ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. దిల్లీ పోలీసులతో మనల్ని భయపెట్టాలని చూస్తున్నారు. భాజపా నేతల వద్ద ఈడీ, ఐటీ, సీబీఐ ఉండొచ్చు. కానీ, నా దగ్గర నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలున్నారు. 50 లక్షల మంది తెలంగాణ యువత ఉన్నారని అంటూ తెలంగాణ ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్నారు. మోదీ ప్రధానిగా కాకుండా గుజరాత్ వ్యక్తిగా తెలంగాణకు వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు.. మనల్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారు.. ఎన్నికల సమయంలో వస్తే ఈ ప్రాంతానికి ఏం ఇస్తారో.. ఏం చేస్తారో చెప్పాలి. వాళ్లు అవి చెప్పడం లేదు. గతంలో బయ్యారం ఉక్కు కర్మాగారం, ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అన్నింటినీ పక్కన పెట్టారు. అయిదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని.. అయిదేళ్లయినా ఇవ్వలేదు. నేనూ స్వయంగా కలిసి పలు సమస్యలపై విన్నవించా. ప్రధాని వీటన్నింటిపై మాట్లాడతారని అనుకున్నా.. కానీ, మాట్లాడలేదు. దేశంలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటున్నారు.. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటే.. మేంతెచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయడమేనా? తెలంగాణ ప్రజలు ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓట్లు వేయాలి. పక్క ఊరతను మనల్ని అవమానిస్తే ఊరుకుంటామా? మనకు విభేదాలు, భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు.ఊరందరం ఏకమవ్వాల్సిన సమయమిది. అంటూ ప్రచారంలో కొత్త ఎత్తుగడలను అందుకున్నారు. మోదీజీ.. ప్రధానిగా మీకు ప్రజలు బాధ్యతనిచ్చింది రేవంత్‌రెడ్డిని పోలీసు స్టేషన్‌లో వేయడానికేనా? ఆధిపత్యం చెలాయించి అన్యాయంగా రాజ్యాలు ఏలాలనుకుంటే నిజాం నవాబుకు ఏ గతి పట్టిందో కనుక్కోండి. రజాకార్లకు ఏ పరిస్థితి ఎదురైందో తెలుసుకోండి. రేవంత్‌ను అడ్డుకోవాలంటే దిల్లీలో కేసులు పెట్టి వారం రోజులు తీసుకుని వెళ్లండంటూ మోదీకి కేసీఆర్ చెప్పారేమోనని అనుమానం వస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికీ గాడిదగుడ్డును పంపించిన మోదీకి ఓట్లేద్దామా? అన్ని పథకాలు ఇచ్చిన కాంగ్రెస్‌కు వేద్దామా అని ఓటర్లను ప్రశ్నిస్తున్నారు. గుజరాత్ ఆధిపత్యానికి.. తెలంగాణ ఆత్మగౌరవానికి పోటీ ఇది. తెలంగాణ పౌరుషం గెలుస్తుందో.. గుజరాత్ ఆధిపత్యం గెలుస్తుందో చూద్దాం. ఆ రాష్ట్రం నుంచి వచ్చి నా రాష్ట్రం నడిగడ్డ మీద ముఖ్యమంత్రిని బెదిరిస్తుంటే చూస్తూ తెలంగాణ సమాజం ఊరుకోదు. ఖబడ్దార్ ప్రధానమంత్రి గారూ..! నా ఊరికి వచ్చి నన్నే బెదిరిస్తారా? నేనేం మాట్లాడాను.. రిజర్వేషన్లు రద్దు చేయవద్దని కోరా. రాజ్యాంగాన్ని మార్చవద్దన్నా. మీకు నచ్చితే నా మాట వినండి. నచ్చక పోతే రిజర్వేషన్లు రద్దుచేస్తామని చెప్పి ఓట్లు అడగండని అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న సవాళ్లు ఇప్పుడు జనంలో బాగా నాటుకు పోతున్నాయి.



## మేలో అంతుకుమించి మంటలే..

వడగాలులు వీచే అవకాశాలున్నాయన్నారు.సాధారణంగా ఉత్తర భారతం, మధ్యభారతం, ద్వీపకల్ప భారత పరిసర ప్రాంతాల్లోని మైదాన ప్రాంతాల్లో దాదాపు మూడురోజుల పాటు వడగాలులుంటాయి. ఏప్రిల్‌లో ఎండలకు ప్రధాన కారణం ఉరుములతో కూడిన వర్షాలు లేకపోవడమేనని వాతావరణశాఖ పేర్కొంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, భారతదేశానికి ఆనుకుని ఉన్న తూర్పుతీరంలో అల్ప స్థాయిలో ఏర్పడిన తుఫాను వ్యతిరేక పరిస్థితుల కారణంగా తక్కువ వర్షాపాతం నమోదైంది. ఈ వాతావరణ దృగ్విషయం కారణంగా సముద్రం నుంచి వచ్చే గాలులు ఒడిశా, బెంగాల్ వైపు ఎక్కువగా వీయలేదని పేర్కొంది. మే నెలలో దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. మే నెలలో సాధారణ వర్షపాతం (దీర్ఘకాలిక సగటులో 91-109 శాతం) కురిసే అవకాశం ఉంది.వాయువ్య భారతదేశం, మధ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, ద్వీపకల్పం, ఈశాన్య భారతదేశంలోని చాలా ప్రాంతాలు సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉన్నది. వెస్టర్న్ డిస్టర్బెన్స్ కారణంగా ఉత్తర, మధ్య భారతంలో ఉఏప్రిల్ నెలలో వర్షం, వడగళ్లు కురిశాయి. పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీరంలో 15 ఏళ్లలో, ఒడిశాలో తొమ్మిదేళ్ల తర్వాత అత్యధికంగా వేడిగాలులు వీచినట్లుగా మోహపాత్ర పేర్కొన్నారు. దేశంలోని చాలా ప్రాంతాలలో మేలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. అయితే, ఈశాన్య భారతదేశంలోని చాలాప్రాంతాలతో పాటు మధ్య భారతం, ఈశాన్య ద్వీపకల్ప భారతంలోని పరిసర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం, సాధారణం కంటే తక్కువగా ఉండవచ్చని పేర్కొంది. ఎండలు మండుతున్న వేళ కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ కూల్ న్యూస్ అందించింది. ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ నెల 6వ తేదీన కరీంనగర్, భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏపీలోనూ భానుడి ఉగ్రరూపం చూపిస్తున్నాడు. దక్షిణ ఛత్తీస్ గఢ్ నుంచి దక్షిణ తమిళనాడు వరకూ తెలంగాణ, రాయలసీమ మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో ఉత్తర కోస్తా, యానాం ప్రాంతాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. దక్షిణ కోస్తాలో శనివారం ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాయలసీమలో శుక్రవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అన్నారు. మరోవైపు, తిరుపతిలో గురువారం వాతావరణ ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి వాతావరణం కొంచెం చల్లగా ఉండగా.. భారీ వర్షం పడింది. తిరుమల శ్రీవారి ఆలయం, నాలుగు మాడ వీధులు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఉక్కబోతతో అల్లాడిన ప్రజలు ఈ వర్షంతో కాస్త ఉపశమనం పొందారు. అటు, ఈదురుగాలులతో వర్షం కురుస్తున్నందున పంటలకు నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇకపోతే తెలంగాణలో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో జనం వణికిపోతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. బుధవారం అత్యధికంగా నల్గొండ జిల్లా గూడపూర్‌లో 46.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రోజుల్లో 47 డిగ్రీల మార్క్‌ను దాటే అవకాశం ఉందని వాతావరణ విభాగం అధికారులు హెచ్చరిస్తున్నారు. గురువారం నుంచి శనివారం వరకు దీర్ఘకాల వడగాలులు కొనసాగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో తేలికపాటి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు కొనసాగుతాయని హెచ్చరించింది. శుక్రవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడ వడగాలులు వీస్తాయని చెప్పింది. ఈ నెల 6న రాష్ట్రం నుంచి పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సోమవారం కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

**రాష్ట్రంలో హీట్‌వేవ్**

రాష్ట్రవ్యాప్తంగా హీట్‌వేవ్ కొనసాగుతున్నది. అంతటా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 44 డిగ్రీల టెంపరేచర్ నమోదు అయ్యింది. అయితే రానున్న రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటే అవకాశాలు ఉన్నట్లు భారతీయ వాతావరణ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏ శ్రావణి తెలిపారు. తెలంగాణలో టెంపరేచర్లు పెరుగుతున్నట్లు ఆమె చెప్పారు. గత రెండు మూడు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా హీట్‌వేవ్ బిల్డప్ అవుతోందని, అన్ని ప్రాంతాల్లోనూ 44 డిగ్రీలు నమోదు అవుతున్నట్లు ఆమె చెప్పారు. మరో నాలుగు రోజుల పాటు ఇలాంటి టెంపరేచర్లే కొనసాగనున్నట్లు శ్రావణి తెలిపారు. ఇవాళ ఆరెంజ్ అలర్ట్ జారీ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.

## భారాసకు ఈసారి గుండు సున్నా

**- బీజేపీ రిజర్వేషన్ల రద్దు ముమ్మాటికీ నిజం**

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

చూస్తున్నది. మరోసారి అవకాశం ఇస్తే దేశాన్నే అమ్ముకుంటారని విమర్శించారు. రిజర్వేషన్ల పరిరక్షణ, అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్‌ను గెలిపిం చాలన్నారు. ఆయన వెంట నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, తదితరులు ఉన్నారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కోదాడను అభివృద్ధి చేసిందేమీ లేదని విమర్శించారు. జీజేపీ మతాన్ని అడ్డుపెట్టుకుని విద్వేషాలను సృష్టిస్తుందని.. ఆ పార్టీకి మరో అవకాశం ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తుందని చెప్పారు. పదేళ్ళుగా బీజేపీ ప్రచారానికే పరిమితం అయ్యిందని చేసిందేమీ లేదని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాము 11 మంది కలిసి క్రికెట్ జట్టుగా ఏర్పడి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నామని చెప్పారు మంత్రి ఉత్తమ్. తన కంటే గొప్పగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పార్లమెంట్ లో ప్రజల తరపున పోరాడుతాడన్నారు. ప్రతి కార్యకర్త సైనికిడిలా పనిచేసి రఘువీర్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్రావు తదితరులు హాజరయ్యారు.

## అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు.. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జి అరెస్ట్

**- మరో ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
బీజేపీ అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో హైదరాబాద్ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జ్ మన్నే సతీష్ తో పాటు నవీన్, తస్లీమాలను అరెస్ట్ చేశారు. బీజేపీ నేత ప్రేమేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఢిల్లీ పోలీసుల నోటీసుల కంటే ముందే హైదరాబాదులో కేసు నమోదైంది. గురువారం ముగ్గురిని అరెస్ట్ చేసి హైదరాబాద్ సీపీఎస్‌కు తరలించారు. కాగా రిజర్వేషన్లపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించారన్న వివాదం నేపథ్యంలో 'డీప్‌ఫేక్' వీడియోలపై ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నందున డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తిని, ప్రసారాన్ని అరికట్టేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని న్యాయవాదుల బృందం ఈ పిల్‌లో కోరింది. సీనియర్ న్యాయవాది జయంత్ మెహతా బుధవారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్‌సింగ్ అరోరాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు ఈ పిటిషన్ గురించి ప్రస్తావించారు. డీప్‌ఫేక్ వీడియోలపై ఫిర్యాదు చేసినప్పటికీ ఈసీ స్పందించలేదన్నారు. ఎన్నికల వేళ చక్కర్లు కొడుతున్న డీప్‌ఫేక్ వీడియోలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం పిటిషన్ సక్రమంగా ఉంటే గురువారం విచారణ చేపడతామని తెలిపింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే ఈ నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం'

**- లక్షల ఉద్యోగాలు ఊడగొట్టారు**

**- ఇప్పుడు రాజ్యాంగం, రిజర్వేషన్లపై పడ్డారు**

**- మోడీ ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు**

**- 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం'**

**- కాంగ్రెస్ అగ్రనేత సంచలన ఆరోపణ**



బలహీన వర్గాల రిజర్వేషన్లు తొలగించాలని నరేంద్ర మోదీ కుట్రకు తెరలేపారని విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'ప్రభుత్వ ఉద్యోగాలు లేవు, ఉన్న రిజర్వేషన్లను తొలగిస్తున్నారు. దళితులు, గిరిజనులు, వెనకబడిన తరగతుల నుంచి రిజర్వేషన్లు లాక్కొనేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రైవేటైజేషన్ పేరుతో బడుగుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తుంది అని' రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. '2013లో 14 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉండేవి. 2023కు వచ్చే సరికి ఆ ఉద్యోగాల సంఖ్య 8.4 లక్షలకు చేరుకున్నాయి. బీఎస్ఎన్ఎల్, సెయిల్, బీహెచ్ఈఎల్ తదితర కంపెనీల నుంచి దాదాపు 6 లక్షల ఉద్యోగులను తొలగించారు. అలా తొలగించిన వారంతా రిజర్వేషన్‌తో కొలువు పొందినవారే. రైల్వే వంటి సంస్థల్లో కాంట్రాక్టుపై పని కల్పిస్తున్నారు. కొందరు ఉద్యోగులను తొలగిస్తున్నారు. ప్రధాని మోదీ ఉద్దేశంలో ప్రైవేటీకరణ అనేది దేశ వనరులను దోచుకోవడం, దీంతో బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లను దొంగిలించడం. కాంగ్రెస్ పార్టీ ఇస్తోన్న గ్యారంటీలతో ప్రభుత్వ రంగాలు బలోపేతం అవుతాయి. సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు ఉపాధి లభిస్తోంది. 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం' అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

'400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం'

శివమొగ్గ: మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడని, వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు.అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మాస్ రేపిస్ట్‌గా పేర్కొన్నారు.'ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి, వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార ఘటన (ఓజీబబ ఖీజీజూవ). ఓట్ల గురించి వాళ్లు (భాజపా కూటమి) అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు. అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోదీ మద్దతు పలికారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని భాజపాకు చెందిన ప్రతీఒక్క నేతకు తెలుసునని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయినప్పటికీ అతడికి మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. అటువంటి వ్యక్తికి ప్రచారం చేసినందుకు గాను దేశంలో ప్రతీ మహిళకు ప్రధాని మోదీ, అమిత్ షా సహా భాజపా నేతలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.మరోవైపు ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, ఎమ్మెల్యే రేవణ్ణపై లైంగిక దౌర్జన్యం అభియోగాలపై కేసు నమోదైంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసింది. కేసు విచారణకు హాజరుకావాలని వీరిద్దరికీ సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. వారం రోజుల సమయం కావాలని ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన దర్యాప్తు బృందం.. ఆయనపై తాజాగా లుక్‌అవుట్ నోటీసు జారీ చేసింది.

## నాంపల్లి కోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిందే..

**- సూరి హత్య కేసు నిందితుడు భానుకిరణ్ హైకోర్టులో చుక్కెదురు**



హైదరాబాద్, (ప్రజా మంటలు):
మద్దెలచెర్వు సూరి హత్య కేసు నిందితుడు భానుకిరణ్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. నాంపల్లి కోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిందేనని తీర్పునిచ్చింది.నాంపల్లి కోర్టు విధించిన యావజ్జీవ కారాగార శిక్షను సవాల్ చేస్తూ.. భానుకిరణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. కింది కోర్టు ఆదేశాలను సమర్థించింది. భానుకిరణ్ పిటిషన్‌ను కొట్టివేస్తూ.. యావజ్జీవ శిక్ష అమలుకు ఆదేశాలు జారీ చేసింది. సూరి హత్య కేసులో భానుకిరణ్ ప్రధాన నిందితుడు. 2011 జనవరి 4న హైదరాబాద్ సనత్‌నగర్‌లోని నవోదయ కాలనీలో రివాల్వర్‌తో సూరిని కాల్చి చంపగా.. 2018 డిసెంబర్‌లో అతడికి నాంపల్లి కోర్టు జీవితఖైదు విధించింది.పరిటాల రవి హత్య కేసులో నిందితుడిగా ఉన్న మద్దెలచెర్వు సూరి 2009 డిసెంబర్ 29న బెయిల్‌పై విడుదలయ్యారు. పోలీసు ఆంక్షల దృష్ట్యా బెంగళూరు, హైదరాబాద్‌లో ఉండేవారు. హైదరాబాద్ వచ్చినప్పుడు మాదాపూర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉండే ఆయనకు ప్రధాన అనుచరుడే భానుకిరణ్. జనవరి 4, 2011న సూరి.. భానుకిరణ్‌తో కలిసి సనత్‌గర్ వెళ్తుండగా. వెనకసీట్లో ఉన్న భాను.. సూరిపైకి మూడు రౌండ్ల కాల్పులు జరిపాడు. దీంతో షాక్ తిన్న డ్రైవర్ మధు వాహనాన్ని ఆపేశాడు. అదే అదునుగా భాను అక్కడి నుంచి పరాయ్యాడు. దీనిపై పలుమార్లు విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు 2018 డిసెంబర్‌లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.

## ఇంటర్ సప్లిమెంటరీ ఫీజు గడువు పెంపు



హైదరాబాద్, (ప్రజా మంటలు):
ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన ఫీజు గడువును తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. వాస్తవానికి నేటితో ఈ గడువు ముగియగా..విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గడువును మే 4 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది. అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ కూడా టీఎస్‌బీఐఈ ఖాతాకు అదే తేదీలోగా ఫీజులు చెల్లించాలని సూచించింది. తెలంగాణలో మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి 12 వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయి.



# ఓటరన్నా.. ఓ ఓటరన్నా..

పల్లవి:
ఓటరన్నా... ఓ ఓటరన్నా...
నోటుకు నీ ఓటు నీచమన్నా కదు
నీచమన్నా... పాడు బ్రతుకన్నా
భవితే నాశనమన్నా వినాశనమన్నా

చరణం :1
పచ్చగా మనదేశం ఎదగాలన్నా
మచ్చలేని మనిషిగా బ్రతకాలన్నా
విచక్షణతోనే వోటు వేయాలన్నా
విచారించి మంచికి చోటివ్వాలన్నా

చరణం :2
ప్రజాస్వామ్యం మన్న గలగాలన్నా
ప్రజలందరు క్షేమంగా ఉండాలన్నా
ప్రగతి బాట దేశమే పట్టాలన్నా
జగతి శాంతి గీతమే పాడాలన్నా

చరణం :3
సమతా మమతలు వెల్లి విరియాలన్నా
సమభావనతో జగమే మెలగాలన్నా
లౌకిక రాజ్యం కొనసాగాలన్నా
మకిలీ మనుషులు మట్టి కరవాలన్నా

చరణం :4
ప్రతి ఒక్కరూ ఓటును వెయ్యాలన్నా
నీతికి నిత్య హారతులే పట్టాలన్నా
అవినీతి పరుల భరతం పట్టాలన్నా
భావి పౌరుల బాసట కావాలన్నా

- గుండాల నరేంద్ర బాబు,
తిరుపతి,
9493235992




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ (స్క్రీన్ షాట్) చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

## ఏ పార్టీ అన్నది కాదు.. ఏ పాటి వాడు..

సింహగిరి అడవికి రాజు సింహం. అది తన రాజ్యాన్ని చక్కగా పాలించేది. ఆ సింహానికి ముసలితనం రావడం వలన రాజ్యపాలన కష్టమయింది. అందుకు అడవిలో ఉన్న జంతువులన్నింటినీ ఒకరోజు సమావేశపరచింది. నేనింకా రాజ్యపాలన చేయలేను. అందుకుగాను దుర్బుద్ధి అనే తోడేలు చాలా చాకచక్యం కలది, ధైర్యం కలది అందుకు దాన్ని, మరియు సుబుద్ధి అనే కుందేలు చాలా తెలివి కలది, ఇతరుల మేలుకోరేది. అందుకుగాను కుందేలుని, వీళ్ళిద్దరికీ నేను పోటీ పెడుతున్నాను మీరందరూ ఎవరికి ఎక్కువ మద్దతు ఇచ్చి గెలిపిస్తే వారినే రాజు చేస్తా అని చెప్పింది. సింహం మాటలకు అన్ని జంతువులు చిత్తం రాజా,,! అన్నాయి. కుందేలు పార్టీ గుర్తు కోడిపుంజు. తోడేలు పార్టీ గుర్తు క్యారెట్. ఈ రెండు జంతువులు అడవి అంతా తిరుగుతూ ఓట్లు అడుగుతున్నాయి. ఇలా రెండు రోజులు అయ్యాక తోడేలు కి కుందేలు గాని, దాని పార్టీ గుర్తుగాని గుర్తు వస్తే చాలా కోపం వచ్చేది. అందుకుగాను అడవిలో ఒక్క కోడిపుంజు కూడా లేకుండా అన్ని చంపి తినేసింది. అబ్బో! తోడేలిది ఏమి కుట్టిల బుద్ధి అనుకున్నాయి మిగతా జంతువులు. అప్పుడు అన్ని జంతువులు కుందేలు దగ్గరికి వచ్చి తోడేలు దుర్బుద్ధితో అడవిలోనున్న కోడిపుంజులన్నింటినీ తినేసింది నువ్వేంటి ఏమీ పట్టనట్టు ఉన్నావు. అని చెబుతున్నాయి. కుందేలు వారందరి మాటలకి ఒక నవ్వు నవ్వేసింది. ఓ స్నేహితులారా! తోడేలు చేసే పని నాకు తెలుసు కానీ దాని పాపానా అదే పోతుంది. దానిపైన దానికే నమ్మకం లేక ఇలా చేస్తుంది. ఏమిటో! ఈ కుందేలుకి రాజ అవ్వాలని లేదా అనుకుని జంతువులన్నీ వెళ్ళిపోయాయి. అడవిలో వృద్ధులైన ఏనుగు, ఎలుగుబంటి, పులి, సింహం అంతా కలిసి కుందేలు సుబుద్ధి చాలా తెలివైనది తను తెలివితో అడవిని నిస్వార్థ బుద్ధితో పరిపాలించగలదు. కానీ అడవిలో జంతువులన్నీ ఎవరిని గెలిపిస్తాయో అర్థం కావడం లేదు అని మాట్లాడుకుంటున్నాయి. ఇంతలో పోటీ జరిగే సమయం వచ్చింది. అడవిలో జంతువులన్నీ తన ఓటు హక్కుని సద్వినియోగం చేసుకున్నాయి. ఆ తరువాత రోజు రాజైన ముసలి సింహం తన మంత్రితో పోటీ చేసిన ఇద్దరి జాబితాలోనూ లెక్కింపు చేసి, అందులో ఎక్కువ ఓట్లు వచ్చినవి సుబుద్ధి అయిన కుందేలు. దానితో కుందేలుని ఆ సింహం రాజు చేసినది ఓహో! జంతువులన్నీ ఆనందించాయి సింహం కుందేలుని ఇలా అంది నాకేంటి అని అడిగేవాడు నాయకుడు కాలేడు. నీకేంటి అని అడిగేవాడు మాత్రమే నాయకుడు అవుతాడు అని తన రాచరికపు బుద్ధితో చెప్పింది సింహం. కుందేలు రాజు అయి జంతువుల అవసరాలన్నీ తీర్చి వాటికి చేదోడు, వాదోడుగా ఉండి మంచి రాజు అనిపించుకుంది సుబుద్ధి.



-బల్ల కృష్ణ వేణి
పలాస, శ్రీకాకుళం జిల్లా

# విద్వేష రాజకీయాలు సరికాదు !

అన్ని పార్టీలది ఒకటే దారి. ఎన్నికల్లో ఓట్లు సంపాదించడం కోసం ఎదుటిపార్టీలపై బురదజల్లడం. లేని ఆరోపణలు చేయడం. విద్వేష ప్రసంగాలు చేయడం. ఈ కారణంగానే కెసిఆర్‌పై ఎన్నికల సంఘం 48 గంటల ప్రచార నిషేధం విధించింది. నిజానికి విద్వేష ప్రసంగాలు చేసే నాయకుడు ఎవరైనా నిషేధం విధించాలి. ఎన్నికల్లో తమ పార్టీ విధానాలు, ప్రజలకు ఏం చేయబోతున్నమో చెప్పాలే తప్ప..విద్వేష, అనవసర అపోహ లు కలిగించే ప్రయత్నాలు చేయడం సరికాదు. ఇందులో రాజ్యాంగ సవరణ, రిజర్వేషన్ల రద్దు, వారసత్వ హక్కులపై పన్ను,ఎపిలో ల్యాండ్ టైట లింగ్ యాక్ట్ వంటి ఎన్నో అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇవన్నీ కూడా ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు, ఎదుటి పక్షాన్ని ఇరకాటంలో పెట్టడానికి మాత్రమే పనికి వస్తాయి. ఇవేవీ అంత సులువుగా కార్యరూపం దాల్చే అంశాలు కావు. నిజానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యా కూడా ప్రచారంలో ప్రస్తావనకు రావడం లేదు. ప్రజల సమస్యలను విడిచి రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా ఎన్నికల ఎజెండాను సెట్ చేస్తున్నా రు. ఈ ప్రమాదాన్ని ప్రజలు గుర్తించాలి. ఇకపోతే కేవలం బిజెపి హిందు త్వాన్ని ప్రోత్సహింస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే బుజ్జగింపు రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీ కరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. ఇలా చేసే దేశ విభజన జరిగిందన్న విషయాన్ని మరచి పోరాదు. ఏ వర్గాన్న యినా మచ్చిక చేసుకునే క్రమంలో భ్రమలు కల్పించే ప్రయత్నాలు ఎవరు చేసినా నేరంగానే చూడాలి. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయా లు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. విభజన జరిగింది. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తిచూపాల్సిందే. మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతిలో భాగంగా చూడాలి. బిసిలు, నిమ్న కులాలను కూడా జనజీవన స్రవంతిలో కలిసి పోయేలా చూడాలే తప్ప వారిని వేరుగా చేసి చూసే రాజకీయాలను తిప్పికొట్టాలి. అలాగే సమస్య లను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం తప్పుకాక మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముం దుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో రాజకీయాలు చేయడం మానాలి. పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా రాజకీయ పార్టీలు చేస్తున్న విన్యా సాలు, ప్రకటనలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ఈ రకమైన భావజాలంతో ముందుకు సాగితే విపరీత పరిణామాలు రావచ్చు. భారతదేశంలో మాత్రమే ప్రజలంతా కలసిమెలసి జీవించే విధం గా ముందుకు సాగుతున్నారు. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవ సరం. అందుకు పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగాలి. భాజపా వ్యతిరేక గళాలు ఒకేతాటి మీదికి రావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తున్నా కార్యరూపంలోకి రావడం లేదు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు, మేధావులు, సిద్ధాంత కర్తలు, మైనా రిటీలు, దళితులందరూ ఒకే వేదిక మీదకు రావడంపై తక్షణం దృష్టి పెట్టాల్సి ఉంది. ఎంతసేపు ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మ గా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని దుయ్యబడుతున్న తీరు సరికాదు. సమస్యలపై నిలదీయాల్సిన పార్టీలు, లేదా నేతలు రాజకీయ స్వలాభం కోసం బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మానుకోవాలి. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణిని విడనాడాలి. హిందువులు ఏదైనా చేస్తే దానిని తీవ్రంగా పరిగణించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తు న్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండిం చడంలో నాలుకలు మడతపడేస్తున్నారు. ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో ఆయా పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా ఉండాల్సిందే. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహి స్తోందని.. గత తొమ్మిళ్లలో మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగి పోయాయని అంటున్న వారు ఐఎస్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. ఇవన్నీ పక్కన పెట్టి దేశంలో లేని సమస్యలను ఎజెండాగా చేసి ప్రచారం చేయడంలో రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఈ జాడ్యం నుంచి బయటపడాలి. ప్రజలకు తాయిలాలు ప్రకటించడం, భావోద్వేగాలు రెచ్చగొట్టడం పక్కన పెట్టాలి. కేవలం ప్రజా సమస్యలు, దేశ సమస్యలు ఎజెండాగా ఎన్నికల్లో ప్రచారం చేయాలి. అప్పుడే వశ్వసనీయత ఉంటుంది. అందుకు అన్ని పార్టీలు ముందుకు రావాలి. భావోద్వేగాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు బిజెపి కావచ్చు,కాంగ్రెస్ కావచ్చు.. ఇతర పార్టీలు కావచ్చు.. చేయరాదు. ఇలాంటి వాటిని ఇసి తీవ్రంగానే పరిగణించాలి. అలాంటి వారిని కెసిఆర్ లాగా ప్రచారానికి దూరం చేయాలి.

# కానరాని మీడియా స్వేచ్ఛ..

## మే 3...ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం




రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

ఆఫ్రికాలోని చాలా దేశాల్లో పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు ఉండేవి. వాటికి నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు 1991, ఏప్రిల్ 29 నుండి మే 3వ తేదీవరకు ఆఫ్రికాలోని నమీబియా దేశపు విండ్ హాక్ నగరంలో సమావేశం ఏర్పాటుచేసి, పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన అనేక తీర్మానాలు వచ్చాయి.

ఆఫ్రికన్ జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని 1993, డిసెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికల్‌కు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది.

అప్పటినుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీనపత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను జరుపుకుంటున్నార ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలంలో ఉంది. మీడియాకు స్వేచ్ఛ ఎండ మావే అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం.

భారత స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నించడం కొనసాగుతున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగిపోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్దం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాటును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. భారతదేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి. అయితే భారతదేశ కౌన్సిల్‌కు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు.



# హామీని అమలు చేసే భాధ్యత మాది

## కాంగ్రెస్ కు ఓటు వేసే భాధ్యత మీది - మంత్రి పొన్నం ప్రభాకర్



జమ్మికుంట మే 02 (ప్రజామంటలు): హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్, ఇతర ముఖ్య నేతలు. నాగంపేట సర్కిల్ వద్ద జరుగుతున్న కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... మే 13 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు గారికి ఓటు వేసి గెలిపించండి. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ లో గెలవకున్న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీ లు ఇచ్చాం. అమలు చేస్తున్నాం. ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి అంటున్నారు. మీరు అధికారంలోకి రాక ముందే బీజేపీ నల్లధనం తెచ్చి ప్రతి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారు వచ్చాయా? సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు.రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు. తెలంగాణ విభజన హామీలు అమలు చేయలేదు. నల్ల చట్టాలు తెచ్చి ఇబ్బందులు పెట్టారు. ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు. బండి సంజయ్ నియోజకవర్గంలో తిరగక ఎక్కడ అభివృద్ధి చేయక అక్షింతలు పంచి రాముడి ఫోటో పెట్టి ఓట్లు అడుగుతున్నారు. మనమంతా హిందువులం కాదా.10 ఏళ్లు బీజేపీ అధికారంలో ఉండి ఈ పార్లమెంట్ సభ్యుడు 5 ఏళ్లు ఉండి ఎం చేశారు..నేను ఎంపిగా ఉన్నప్పుడు జమ్మికుంట మండలానికి మోడల్ స్కూల్ తెచ్చిన, కస్తూర్బా పాఠశాల ఇచ్చిన , రైల్వే స్టేషన్ తెచ్చిన ,ఫైర్ స్టేషన్ తెచ్చిన, బోర్లు వేశా. తిరుపతి రైలు తెచ్చిన. బ్రిడ్జి పూర్తిచేసిన. పని చేయడానికి దైర్యం ఉండాలి. బండి సంజయ్ వాళ్ల నాన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో టీచర్ అంట. రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి. ఆలోచన ఉంది. దానికి తోడు మేమున్నాం. 7 నియోజకవర్గాల్లో నలుగురు మంత్రులం ఎమ్మెల్యేలము ఎంపి గా గెలిస్తే మీ సమస్యలు పరిష్కరిస్తాము. 2004-14 మధ్య ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశాం.. బిఆర్ఎస్ లాగా డబుల్ బెడ్రూమ్ లాగ పెండింగ్ పెట్టలేదు. దళితులకు 3 ఎకరాలు అని మోసం చేయలేదు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం అందిస్తున్నాం. 500 కి గ్యాస్ అందిస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఎన్నికలు కాగానే రేషన్ కార్డులు ఇస్తాం. నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల పేరు మీద 5 లక్షలు ఇస్తున్నాం. ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తున్నాం. 10 ఏళ్లలో పెన్షన్ రాక ఇబ్బంది పడ్డారు. కొత్త పెన్షన్ లు ఇస్తాం. పెన్షన్ 4000 లకీ పెంచుతాం. వచ్చే వర్ష కాలం పంటకు 500 బోనస్ ఇస్తాం. బిఆర్ఎస్ బీజేపీ లకు ఓటు వేసి వృదా చేసుకోవద్దు. ఎలా వేస్తే 5 సంవత్సరాలు ప్రభుత్వం ఎలా పని చేస్తుంది. పేపర్ -1 లో ఫెయిల్ అయ్యాడు ప్రణవ్ ఓడిపోయాడు. మీకు దమ్ముంటే పేపర్ - 2 ప్రణవ్ ను గెలిపించాలి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పని చేస్తాం. దేశంలో 30 ఏళ్ల తరువాత బీజేపీ అధికారంలోకి వచ్చింది. అయినా మోడీ ఎక్ బార్ చార్ సౌ అంటున్నాడు. రాజ్యాంగం మార్చి ఎస్సి, ఎస్టీ,బీసీల రిజర్వేషన్లు తీసేసి అంబేద్కర్ విగ్రహాల తీసేసా కుట్ర జరుగుతోంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు ను గెలిపించండి అన్నారు.

# కార్యకర్తల సేవలను పార్టీ గుర్తిస్తుంది: మంత్రి పొన్నం



ఎల్కతుర్తి మే 02 (ప్రజామంటలు): వెలిచాల రాజేంద్రర రావు గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల సిద్ధాంతాలు ఒక్కటేనని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.... దేశంలో మతాలను రెచ్చగొట్టుతూ విధ్వంసపాలన సాగిస్తున్నారన్నారు. దేవుళ్లను అడ్డుపెట్టుకుని మోధీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు వేసే ప్రతి ఓటు రిజర్వేషన్ల రద్దుకేనని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందన్నారు. దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశ సంపదను సంపన్నులకు కట్టబెట్టిన చరిత్ర బీజేపీదైతే భారత దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర సోనియా గాంధీ కుటుంబానిదన్నారు. అన్ని మతాలను, కులాలను గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కులాలను విభజించి పాలించాలనుకునే నాయకులకు ప్రజలు తగిణ గుణ పాఠం చెప్పారని పేర్కొన్నారు. కరీంనగర్ ఎంపీలుగా బండి సంజయ్, బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. తాను ఎంపీగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర వహించి పార్లమెంట్లో తెలంగాణ వ్యతిరేక వాదుల చేతిలో దాడులకు గురై స్వంత పార్టీలో ఉండి సోనియమ్మను ఒప్పించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించానని గర్వంగా తెలిపారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత ముందుకు వెల్లుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. కరీంనగర్ లోక్సభ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపుకు కాంగ్రెస్ కార్యకరలు సైనికుల్లా పనిచేసి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. మూడు జిల్లాలకు ముఖ ద్వారంగా ఉన్న ఎల్కతుర్తి మండల కేంద్రం అభివృద్ధిలో వెనుక బడి ఉందని కాంగ్రెస్ నాయకుడు గొలి రాజేశ్వరరావు మంత్రికి సూచించారు. దీంతో స్పందించిన ఆయన ఎల్కతుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నానని హామి ఇచ్చారు. లోక్ సభ ఎన్నికల అనంతరం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు అభివృద్ధి పనులను చేసుకుందామని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, నాయకులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సంతాజీ, రమేష్, గొర్రె మహేందర్, సురేందర్, శ్రీకాంత్, చిన్నా, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం చేయకుండా కెసిఆర్ ను ఆపగలరు - కానీ తన సైన్యాన్ని ఎవరు ఆపలేరు



ఎల్కతుర్తి మే 02 (ప్రజామంటలు): ఎల్కతుర్తి టిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి గ్రామంలో ఇంటింటా గ్రామ ప్రచారం చేయడం జరిగినది. కెసిఆర్ ను ప్రచారం చేయకుండా ఆపగలరు కానీ తన సైన్యాన్ని ఎవరు ఆపలేరు. వినోద్ కుమార్ గెలుపు కోసం మా ప్రాణాలు సైతం అడ్డుపెట్టి గెలిపిస్తామని కార్యకర్తలు తెలియజేశారు గ్రామ శాఖ అధ్యక్షుడు జంగం రాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గొడిశల వినయ్ కుమార్ గౌడ్, అల్లకొండ రాజు, వెంకటేశ్ యాదవ్, కోరే రాజకుమార్, చిట్టి గౌడ్, యూత్ అధ్యక్షుడు వంచనగిరి స్వామి,అంబాల సుమన్, తూర్పటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రణవ్ మార్క్ తో హుజురాబాద్ కాంగ్రెస్ లో నయా జోష్

**అధికారం ఉన్నా, లేకున్నా ప్రజాసేవే తన లక్ష్యం**

**రామరాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**

**బిజెపి, బిఆర్ఎస్ దొందు దొందే- వొడితల ప్రణవ్**



జమ్మికుంట మే 02 (ప్రజామంటలు): ఓవైపు మండుటెండలు దంచి కొడుతున్న అదే మండుటెండల్లో ఎండకు తగ్గట్టుగా తన స్పీచ్ తో సభకు వచ్చిన ప్రజలను ఉత్సాహ పరుస్తున్నారు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం వొడితల ప్రణవ్. గత ప్రభుత్వం చేసిన వైఫల్యాలను ఎండగడుతూ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే తమ ప్రభుత్వం ఏం చేసిందో, చేసిన ఆరు గ్యారెంటిలను ప్రజలకు వివరించి చెప్తున్నారు. ప్రణవ్ బాబుకు యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉండడం దానికి తగ్గట్టుగా అందరినీ కలుపుకొనిపోయే ప్రణవ్ బాబు ఈ సారి హుజురాబాద్ నుంచి కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఎక్కువ మెజారిటీ వచ్చే ప్లాన్ చేస్తున్నారు. తన మాటలతో ప్రచారాన్ని మరింత వేడెక్కించారు. గురువారం వీణవంక, జమ్మికుంట, ఇళ్ళందకుంట ప్రచారంలో ప్రణవ్ మాట్లాడుతూ.... ఈ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరిగే ఎన్నికలని,బిజెపి పార్టీ తనకు నచ్చని వారిని ఈ.డి, సిబిఐ పేరుతో బెదిరింపులకు గురి చేస్తున్నారని, రైతులకు రుణమాఫీ చేయలేని బిజెపి పార్టీ,బడా బాబులకు మాత్రం లోన్ మాఫీలు చేస్తుంది అని దుయ్యబట్టారు. మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేసి తామంటే ఏమిటో చెప్పామని అన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని సీఎంగా సవాల్ చేసిన దమ్మున్న లీడర్ రేవంత్ రెడ్డి అని అన్నారు. అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత,108, 104, ఫీజు రీయంబర్స్మెంట్ లాంటి పేదలకు అవసరం వచ్చే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చిన కేసీఆర్ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులే కరువైన స్థితిలో ఉన్నారని అన్నారు. సెంటిమెంటు రాజకీయాలు మరల నియోజక వర్గంలో పనిచేయవు అని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు దొందు దొందే అని వాటికి ఓటు వేస్తే ఏం ప్రయోజనం ఉండదని అన్నారు. ఈసారి హుజురాబాద్ నుంచి పెద్ద ఎత్తున మెజారిటీ తీసుకువచ్చి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.

# దళితుల సంక్షేమాన్ని కాంక్షించే కాంగ్రెస్ కు ఓటేస్తాం

## కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి ని గెలిపిస్తాం

### మాదిగ దండోరా నాయకులు





నిజామాబాద్ మే 02 (ప్రజామంటలు): మాదిగలకు న్యాయం చేసింది, చేసేది కాంగ్రెస్ పార్టీ అని, భూములు పంపిణీ చేసిందని, ఇల్లు, సబ్ ప్లాన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ అని, అందుకే మాదిగలు కాంగ్రెస్ పార్టీ కే ఓటు వేయాలని మాదిగ సంఘాల నాయకులు మాదిగా దండోరా సమావేశంలో అన్నారు. జీవన్ రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపిస్తామని మాదిగ నాయకులు నినదించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, డిసిసి అధ్యక్షుడు కేశవ వేణు, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, అనిల్ థామస్ తో కలిసి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి స్థానిక మున్నూరు కాపు సంఘ భవనంలో నిర్వహించిన ాదిగ దండోరా సమావేశంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ మాట్లాడుతూ... భూమి లేని వాళ్లకు పంపిణీ చేసింది ఇందిరమ్మ అని, కాంగ్రెస్ పాలనలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు తీర్మానం చేశామని షబ్బీర్ అలీ గుర్తు చేశారు. ఇందిరమ్మ రుణం తీర్చుకోవాలంటే రాహుల్ గాంధీ కాంగ్రెస్ కు ఓటు వేయాలి. జీవన్ రెడ్డిని ఎంపి గా గెలిపించాలి. నిజాయితీ, నిరాడంబరత కు మారుపేరు జీవన్ రెడ్డీ అని, నాలుగు దశాబ్దాలుగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలనీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పక్షపాతి అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు మాదిగలకు జనాభా ప్రాతిపదిక మాదిగలు హక్కులు పొందడం లేదనీ, ఎస్సీ వర్గీకరణ కోసం రెండు దశాబ్దాలుగా మాదిగల పోరాటం చేస్తున్నారని, ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ పోరాటానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఎంపీగా గెలిచిన తర్వాత పార్లమెంటులో ఎస్సీల తరపున ఉద్యమం చేసి వర్గీకరణకు కృషి చేస్తానని జీవన్ రెడ్డి అన్నారు. మాదిగల సంక్షేమానికి పథకాలు అందించడం బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని, బిజెపి మోసాలను గ్రహించాలని కాంగ్రెస్ కు అండగా నిలువాలని నిజామాబాద్ ఎంపీ గా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని జీవన్ రెడ్డి కోరారు.



## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అంతా సహకరించాలి..

**వారాసిగూడ పీఎస్ పరిధిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్**

సికింద్రాబాద్ మే 02 (ప్రజామంటలు): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వారాసిగూడ ఇన్స్పెక్టర్ ఆర్. సైదులు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో చిలకలగూడ ఇన్ స్పెక్టర్ అనుదీప్, ఎస్ఐ లు టి. సుధాకర్, ఆర్. ప్రకాశ్ రెడ్డి, పి. కిషోర్, సీఐఎస్ఎఫ్ కు చెందిన 62 మంది జవాన్లు పాల్గొన్నారు. పార్శీ గుట్ట ఎక్స్ రోడ్డు వద్ద ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ అశోక్ నగర్, వైఎస్సార్ పార్కు, రామ్నగర్, లక్ష్మమ్మ పార్కులేన్, రామ్నగర్ మెయిన్ రోడ్డు, పార్శీగుట్ట మెయిన్ రోడ్డు వరకు సాగింది. రాబోవు లోక్ సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించ డానికి రాజకీయ నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు పేర్కొన్నారు.

# ఎం.పి. ఎన్నికల ప్రచారంలో ఉపాధి హామీ కూలీలతో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శీను బాబు ప్రచారం



కాటారం మే 02 (ప్రజామంటలు): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రములో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దీళ్ళ శ్రీను బాబు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాటారం లో ఉపాధి హామీ కూలీలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా దుద్దీళ్ళ శ్రీనుబాబు మాట్లాడుతూ.... ఎన్నికలు కోడ్ తరువాత రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఐదు న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర, ఉపాధి హామీ కూలీలకు రోజుకు నాలుగు వందల రూపాయలు పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా ఒక్క లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా ఇరవై ఐదు లక్షలు, యువతకు మూపై లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని శ్రీను బాబు అన్నారు. కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ బస్తీలో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

సికింద్రాబాద్ మే 02 (ప్రజామంటలు): సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావుగౌడ్ కు మద్దతుగా బన్సీలాల్ పేట డివిజన్ పద్మారావునగర్ హమాలీబస్తీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచార పాదయాత్ర నిర్వహించారు. సతన్ నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ సూచనల మేరకు తాము లోక్సభ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తు న్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకే వేసి, పజ్జన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు ఏసూరి మహేశ్, కుషాల్, అమృతమ్మ, దుర్గ, కౌసల్య, శ్రీరాములు, శ్రీకాంత్ రెడ్డి, అనిత రెడ్డి, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈనెల 3 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు బన్సీలాల్ పేట జబ్బర్ కాంప్లెక్స్ వద్ద బీఆర్ఎస్ నేత కేటీఆర్ కార్నర్ మీటింగ్ ఉందని, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

## ఇంటింటికి జోరుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం





వేలేర్ మే 02 (ప్రజామంటలు): వేలేరు మండల కేంద్రంలోని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపూర్ ఇందిరా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు 10వ బూత్లలో మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రచారం చేశారు. మరియు 2వ రోజు భాగంగా 12 వ బూత్ కన్వీనర్ మురవత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన కాంగ్రెస్ మేనిఫెస్టో తో 6 గ్యారెంటీలని గుర్తు చేస్తూ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జుర్రు సంపత్, సుదర్శన్, రాజేందర్, అనుదీప్, మల్లేష్, చెంద్రమౌళి, హరీష్, ఐలయ్య, కనుకయ్య, శ్రవణ్, తిరుపతి, శ్రీను, గుండు శంకరయ్య, శ్రవణ్, ఇంద్రసేనారెడ్డి, దేవేందర్ రెడ్డి, లక్కిరెడ్డి మల్లారెడ్డి, కూరపాటి శ్రీనివాస్, ముసుగుల రాజు, కారం మల్లారెడ్డి, ఆయుధ శేఖర్, ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్ కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయాలి

**లష్కర్ లో బీఆర్ఎస్ ఈసారి కొత్త చరిత్ర రాయబోతుంది - పజ్జన్నకు మద్దతుగా కార్పొరేటర్ హేమలత ప్రచారం**



సికింద్రాబాద్ మే 02 (ప్రజామంటలు): సికింద్రాబాద్ పార్లమెంటరీ స్థానంలో గత చరిత్రను బీఆర్ఎస్ పార్టీ ఈసారి తిరగ రాయబోతుందని, ప్రజలంతా బీఆర్ఎస్ కే మూకుమ్మడిగా ఓట్లు వేసి పద్మారావుగౌడ్ కు భారీ మెజార్టీ ఇవ్వబోతున్నారని బన్సీలాల్ పేట కార్పొరేటర్ కుర్మ హేమలత అన్నారు. మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ ఆదేశాల మేరకు గురువారం బన్సీలాల్ పేట డివిజన్ లోని రామస్వామి కాంపౌండ్, బర్కల్ బస్తీ, గాంధీ నగర్ లో కార్పొరేటర్ హేమలత, పార్టీ ఎన్నికల ఇంచార్జీ వెంకట్ రెడ్డితో కలసి దాదాపు 200 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఉచిత విద్యుత్ పథకం సక్రమంగా అమలు కావడం లేదని, కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదని ప్రజలు ఈసందర్భంగా వీరి దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని కార్పొరేటర్ హేమలత అన్నారు. లోక్ సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కనుమరుగు కాబోతుందన్నారు.

**నేడు కేటీఆర్ కార్నర్ మీటింగ్:** సికింద్రాబాద్ పార్లమెంటరీ స్థానానికి జరగనున్న ఎన్నికలకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావుగౌడ్ కు మద్దతుగా ప్రచారంలో భాగంగా ఈనెల 3 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు బన్సీలాల్ పేట డివిజన్ జబ్బర్ కాంప్లెక్స్ వద్ద మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ కార్నర్ మీటింగ్ ఉంటుందని సీనియర్ నాయకులు కుర్మ లక్ష్మీపతి తెలిపారు. ఈ కార్నర్ మీటింగ్ కు వేలాది మంది ప్రజలు తరలిరానున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేటీఆర్ కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, నామాల ప్రేమ్ కుమార్, అరుణ్ గౌడ్, నాగభూషణం, విజయ శంకర్, కుమార్ యాదవ్, పాహిమ్, లంబు శ్రీనివాస్, దేశపాక శ్రీనివాస్, అబ్బాస్, జ్ఞానేశ్వర్, మీడియా సెల్ ఇంచార్జి సుంకపాక వినయ్ కుమార్, శ్రీనివాస్, రవి, విజయ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం

## అధునాతన ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తా

### కాంగ్రెస్ ఎం.పి. అభ్యర్థి జీవన్ రెడ్డి





**నిజామాబాద్ మే 02 (ప్రజామంటలు):**
బీడి కార్మికులకు భరోసా సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి. నిజామాబాద్ పట్టణంలోని ప్రగతి నగర్ మున్నూర్ కాపు సంఘ భవనంలో బీడి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ భరోసా సమ్మేళనంలో పాల్గొన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గారు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, గడుగు గంగాధర్, కేశ వేణు, కర్నాకర్. వివిధ హోదాలో ఉన్న నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూబీడీ పరిశ్రమ బలోపేతం కావాలని, 2014 కటఫ్ డేట్ తొలగిస్తామని, దానితో హాస్పిటల్ లో వైద్య సదుపాయాలు కలిపిస్తామని, ఆడబిడ్డకు ఆత్మ స్థైర్యాన్ని నింపి అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాలు కానీ ఇతర రాష్ట్రాలలో కానీ బీడి పింఛన్ లేదు తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉంది కానీ గత ప్రభుత్వం 2014 కటఫ్ డేట్ పెట్టడం తో చాలా మంది కి బీడీ పెంక్షన్ రావడం లేదు రాబోయే రోజుల్లో ఎలాంటి కటఫ్ డేట్ లేకుండా 2000 తో పాటు మరో 2000 కలిపి 4000 రూపాయలు బీడీ పింక్షన్ ఇవ్వబోయే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బీడీ కార్మికులకు నెలకు 1000 బీడీలు చేస్తే 230 రూపాయలు వస్తున్నాయి 1000 బీడీలు ఎవరు చేయడం లేదు కనీసం 300 రూపాయల వేతనం చెల్లింపు చేసే విదంగా కృషి చేస్తానని, వైద్య సదుపాయం ఈ ఎస్ ఐ హాస్పిటల్ విస్తరణ లేదు నిజామాబాద్ జిల్లా కేంద్రం బీడీ పరిశ్రమలకు ఉత్తర తెలంగాణలోనే ఆయుపట్టు నిజామాబాద్ జిల్లా కేంద్రం అలాంటి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ విస్తరణ లేదని దానికొరకు కృషి చేస్తానని తెలిపారు. ఆడబిడ్డ ప్రసూతి నుంచి ఆరంభమైతది ఆడబిడ్డ ప్రసూతి డెలివరీ కొరకు ప్రావిడెంట్ ఫండ్ శాఖ ద్వారా ప్రసూతికి ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయాలని, బీడీ పరిశ్రమపై వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకుంటుంది. కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికుల కుటుంబాలకు ఎందుకు సహాయం చేయడం లేదు. విద్య అనేది ప్రధానం బీడీ పరిశ్రమపై ఆధారపడ్డ ఆడబిడ్డల పిల్లలకు విద్య వైద్య సదుపాయాలు సమకూర్చాలని జీవన్ రెడ్డి కోరారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చేయకపోయినా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది రేపు బీడీ కార్మికులకు అండగా నిలిచే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపించండి. మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జీవన్ రెడ్డి అన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ మమ్ములను అణిచివేతకు గురి చేసింది

### పార్టీ కి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా జెడ్పిటీసి బాదినేని రాజేందర్, ఎంపీపీ రాజమణి

జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 02 (ప్రజామంటలు):
జిల్లా కేంద్రంలో తన నివాసంలో బుగ్గారం మండల జెడ్పిటీసి బాదినేని రాజేందర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం జెడ్పిటీసి బాదినేని రాజేందర్, ఎంపీపీ రాజమణి బీఆర్ఎస్ పార్టీకి, సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెరాస పార్టీ ప్రారంభం నుండి కెసిఆర్ గెలవాలని, తెలంగాణ వాదం నిలవాలని బీఆర్ఎస్ పార్టీ కోసం మేము ఎంతో కృషి చేశాం. తెలంగాణ సాధనలో కూడా భాగస్వామ్యం అయ్యాము. పార్టీ పిలుపు మేరకు అన్ని రకాల సేవలు చేశాము కానీ పార్టీ మమ్ములను అణిచివేతకు గురి చేసి చిన్న చూపు చూసింది, కొప్పుల ఈశ్వర్ కు ఎంతో సపోర్ట్ చేసి ఆయన గెలుపు కోసం కృషి చేశాము. ఆయన కూడా మమ్మల్ని చిన్న చూపు చూసినట్లు అనిపించింది.పార్టీని వీడుతుంటే చాలా బాధగా ఉంది. ప్రజల కోరిక మేరకు, మా కార్యకర్తల కోరిక మేరకు పార్టీ కి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాము. త్వరలో మా భవిష్యత్ ప్రణాళిక ప్రకటిస్తాం అని బుగ్గారం జెడ్పిటీసి బాదినేని రాజేందర్, ఎంపీపీ రాజమణి తెలిపారు.

## పాత పెన్షన్ పునరుద్ధరించే పార్టీకే మా మద్దతు

### టిఎస్ సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్



జగిత్యాల మే 02 (ప్రజామంటలు):
పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చిన పార్టీకే త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ స్పష్టం చేశారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలో పత్రిక ప్రకటన విడుదల చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగి జీవిత కాలం పని చేసి, పదవీ విరమణ తర్వాత భద్రత కోసం సాధించుకున్న పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, సిపిఎస్ అంటూ పాలక ప్రభుత్వాలు ఉద్యోగి భవిష్యత్తును అంధకారం లోకి నెట్టివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎవరైతే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇస్తారో ఆ పార్టీకే ఉద్యోగ ఉపాధ్యాయులు ఓటు వేస్తారని తెలిపారు రాబోవు ఎన్నికల్లో రాజకీయ పార్టీలు పాత పెన్షన్ విధానాన్నే అమలు చేస్తామని హామీ ఇచ్చేందుకు ఒత్తిడి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాన పవన్ కుమార్, సర్వ సతీష్, గొల్లపల్లి మహేష్ గౌడ్, బోగ శ్రీనివాస్, శ్రవణ్, రవి, వంశీ, జనార్ధన్, సతీష్, సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మే 5న కెసిఆర్ రోడ్ షో

### రోడ్ షో ఆహ్వాన కరపత్రాలను ప్రజలకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

### కారు గుర్తుకు ఓటు వేసి బాజీ రెడ్డి గోవర్దన్ ను గెలిపించాలి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 02 (ప్రజామంటలు):**
పార్లమెంటు ఎన్నికలలో భాగంగా జగిత్యాల పట్టణంలో 1,2,3,4,17,18,19 వార్డులలో నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ కి మద్దతుగా బిఆర్ఎస్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ,ప్రతిపక్ష పార్టీల అబద్ధపు హామీలను ఎండగడుతూ ఎన్నికల ప్రచారం నిర్వచించి, 5వ తేదీ ఆదివారం కెసిఆర్ రోడ్డు షో ఆహ్వాన కరపత్రాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రజలకు అందజేసినారు. తన వెంట జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఈసందర్బంగా మాట్లాడుతూ జగిత్యాల పట్టణం లో ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి వాడ లో అభివృద్ధి,కెసిఆర్ రోడ్డు షో ను విజయవంతం చేయాలి.వార్డు ప్రజలకు అభివృద్ధి తో కూడిన ఆహ్వాన పత్రికను అందజేయటం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా 350 కోట్ల తో 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం,కొంత పని మిగిలి ఉంది.అధికార ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలి. అధికార పక్ష నాయకులు ఉగాదికి డబల్ బెడ్ రూం ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమం చెపిస్తం అని అన్నారు. ప్రజలు వార్డుల్లో వారిని ప్రశ్నించాలి,ప్రజల గుండెల్లో కెసిఆర్ ఉన్నారు.9 ఏళ్లలో మారిన జగిత్యాల నియోజకవర్గం రూపు రేఖలు రూపు రేఖలు రాష్ట్రంలోనే అత్యధిక ఇండ్లు ఉన్న కాలనీ నూకపెల్లి లోని కెసిఆర్ కాలనీ అని పట్టణం లో ప్రభుత్వ స్థలాల్లో యవర్ రోడ్డు లో వెడల్పు చేశాం. నేడు పట్టణంలో రహదారుల ఆక్రమణలు పెరిగాయి. మోతే బైపాస్ అష్ట వంకర్ల తో రోడ్డు ప్రమాదాలు పెరిగాయి. 40 ఏండ్లలో ఎన్నడూ లేని విధంగా పట్టణ అభివృద్ధి పనులు, పార్కులు, వైకుంఠ దామలు, రహదారులు, డివైడర్ లు, మిని ట్యాంక్ బండ్, వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, కరెంట్ స్తంభాల ఏర్పాటు, రైతు బజార్లు, 24 గంటల కరెంటు ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిం ది. కాంగ్రెస్, బీజేపీ లపై ప్రజల్లో విశ్వాసం తగ్గింది. కెసిఆర్ ప్రతిపాదించిన బాజీ రెడ్డి గోవర్ధన్ కి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ పై ప్రజల్లో విశేష ఆదరణ ఉంది. బిఆర్ఎస్ గెలుపు ఖాయం అని ఎమ్మెల్యే అన్నారు.

## రాణి రుద్రమ మతిభ్రమించి మాట్లాడుతుంది

### జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి



కరీంనగర్ మే 02 (ప్రజామంటలు):
నిన్న కరీంనగర్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో బీజేపీ నాయకురాలు రాణి రుద్రమ మాట్లాడుతూ.... పొన్నం ప్రభాకర్ పై తీవ్ర ఆరోపణలు చేయడం కేవలం ఆమె ఉనికిని చాటుకోవడానికి తప్ప వేరే ఉద్దేశం ఏం లేదని, అందులో నిజం లేదని మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి అన్నారు. లక్ష్మీ విలాస్ బ్యాంకు నుంచి 18 కోట్ల రూపాయల రుణం తీసుకొని బ్యాంకు రుణం ఎగ్గొట్టిన ఘన చరిత్ర నీకుందని, రుణం చెల్లించకపోతే నీ ఆస్తులను జప్తు చేస్తానని రిలయన్స్ కంపెనీకి సంబంధించినటువంటి కంపెనీ మీ ఇంటికి వచ్చిన మాట నిజం కాదా... కేవలం రుణం ఎగ్గొట్టి కేసుల పాలు కాకుండా ఉండేందుకే నీ సొంత పబ్బం కడుక్కోవడం కోసం బిజెపిలో చేరిన మాట నిజం కాదా అని ప్రసన్న ప్రశ్నించారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ నువ్వె ఉండి పొన్నం ప్రభాకర్ ను విమర్శించడం అవివేకమని, మామూలు జర్నలిస్టుగా ప్రయాణం మొదలుపెట్టిన రాణి రుద్రమ, ఈరోజు నువ్వు తిరుగుతున్న కార్లు ఎక్కడ నుండి వచ్చినాయో సమాధానం ముందుగా చెప్పు... ఎక్కడో వరంగల్లో పోటీ చేయాల్సిన నువ్వు సిరిసిల్ల కి వచ్చి బండి సంజయ్ కి బానిసగా మారి కేవలం బండి సంజయ్ మెప్పుకోసం ప్రాకులాడడం మానుకొని ఒక మహిళ నాయకురాలుగా ఉండడం నేర్చుకోమని సలహా ఇచ్చారు. పొన్నం ప్రభాకర్ పై ఇంకొకసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే నీపై భౌతిక దాడులు తప్పవని, నీ దగ్గర ఆధారాలు ఉంటే ఫిర్యాదులు చేయలే కానీ పబ్లిసిటీ కోసం తాపత్రయ పడడం నీకే ముప్పు. బిజెపి అంటేనే భారతీయ జూట్ పార్టీ అందులోని నాయకులకు మతిభ్రమించి కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి ఓటమి తప్పదని ప్రసన్న అన్నారు.

# యువత సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడడం అభినందనీయం



మల్లాపూర్ మే 02 (ప్రజామంటలు):
సంస్కృతి, సాంప్రదాయాలను యువత కాపాడడం అభినందనీయం. రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అలరించిన సాంస్కృతిక, డ్యాన్స్, ఆర్కెస్ట్రా పాటల కార్యక్రమం. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను తెలంగాణ కళలను రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ యువత కాపాడటంలో ముందుండటం అభినందనీయమని జానపద గాయని మామిడి మౌనిక, సినీ రచయిత కవి గాయకులు ఎస్ వి మల్లిక్ తేజ, సంగీత దర్శకులు రచయిత వేములవాడ మహిపాల్ అన్నారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రేగుంటలో నిర్వహించిన సాంస్కృతిక, ఆర్కెస్ట్రా, డ్యాన్స్ పాటల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జానపద గాయకులు మామిడి మౌనిక, మల్లిక్ తేజ, మహిపాల్ లు పాల్గొని తమ ఆట పాటలతో ఉర్రూతలూగించి రేగుంట ప్రజలను అలరించారు. మల్లిక్ తేజ, మౌనిక లు మాట్లాడుతూ.... కుల మతాలకు అతీతంగా ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ ఏర్పడి యువత చెడు మార్గాల వైపు మళ్లకుండా క్రికెట్ పోటీలు నిర్వహించడం, గంజాయి లాంటి మహమ్మారీ వైపు యువత వెళ్లకుండా అవగాహన కల్పించడం, యువత అంటే కేవలం ఆటలు మాత్రమే కాకుండా దురదృష్ట వసత్తు ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యుల గొప్పతనం అని తెలిపారు. అనంతరం తమ డ్యాన్స్ లతో అలరించిన విద్యార్థిని విద్యార్థులకు ఆల్ యూత్ సభ్యులు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఏలేటి శేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వేములవాడ దేవరాజం క్యాషియర్ చెన్నూరి రమేష్, స్పోర్ట్స్ ఇంచార్జి నిమ్మల అశోక్ రెడ్డి, కార్యదర్శి కుక్కుదూగు అశోక్, సంయుక్త కార్యదర్శి సిరికొండ మహిపాల్, ఆల్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బారాస అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కి మద్దతుగా జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత ప్రచారం

జగిత్యాల మే 02 (ప్రజామంటలు): రూరల్ మండలములోని హైదర్ పల్లి, సోమన్ పెల్లి, గుల్లపేట, కన్నాపూర్ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి, అనంతరం స్థానిక ఉపాధి హామీ కూలీలతో సమావేశమై బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు సింగం అరుణ అంజయ్య, రమ్య అంజయ్య, తిరుపతి రెడ్డి, కొక్కు సుధాకర్, ఉప సర్పంచ్ గంగాధర్, గంగాధర్, గంగారెడ్డి, ఏఎంసి మాజీ డైరెక్టర్ దమ్మ రాజీరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు వొడ్నాల రాములు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అక్రమ కేసును ఖండిస్తున్నాం

### కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు శనిగరపు అనిత



హసన్ పర్తి మే 02 (ప్రజామంటలు):
ఎవరో ఫిర్యాదు చేస్తే తెలంగాణ ముఖ్యమంత్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షపాతి అయిన ఏనుముల రేవంత్ రెడ్డి పై అక్రమ కేసు నమోదు చేయ డానికి తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు శనిగరపు అనిత అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారన్న ముఖ్యమంత్రి మాటలపై మోడీ ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా ఢిల్లీ పోలీసులతో అక్రమ కేసు పెట్టించినంత మాత్రాన కేసులకు, ఈడీలకు, మోడీ బెదిరింపులకు భయపడే వ్యక్తి రేవంత్ రెడ్డి కాదన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల బలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉండగా అక్రమ కేసులతో మోడీ ఏం చేయలేరన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్





వెల్గటూర్ మే 02 (ప్రజామంటలు):
రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. భద్రతా చర్యల్లో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రత చర్యల్లో ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్బంగా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని రాజరంపల్లి లో జరుగు బహిరంగ సభాస్థలి, ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్ మ్యాప్, హెలిప్యాడ్, వి ఐ పి పార్కింగ్, ట్రాఫిక్ రూట్లు సభా స్థలికి వచ్చి వెళ్లే దారులు జనరల్ పార్కింగ్ ప్రదేశాలను ను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ వెంట ఏఎస్పి శివం ఉపాధ్యాయ, డిఎస్పి రఘు చంధర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, సి.ఐ. రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ. ఉమా సాగర్ ఉన్నారు.

## నేడే రాజారాంపల్లెలో సి.ఎం. రేవంత్ రెడ్డి సభ

### విజయవంతం చేయాలని విప్ అడ్లూరి పిలుపు



గొల్లపెల్లి మే 02 (ప్రజామంటలు):
గొల్లపెల్లి మండలం కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశం లో ప్రభుత్వం విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం విప్ మాట్లాడుతు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీ కీ మద్దతుగా రాజారాంపల్లె గ్రామంలో రేపు జరుగుబోయే భారీ సభ కు ముఖ్య అతిధి గా సీఎం రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారు. కావున ఇట్టి భారీ బహిరంగ సభ కు గొల్లపెల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు గొల్లపెల్లి మండలం నుండి పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర రావు, తాండ్ర సురేందర్ భీమ సంతోష్ , ఎంపిటిసి లంబ దనవ్వ లక్ష్మణ , యూత్ ప్రెసిడెంట్ ఓరగంటి తిరుపతి, ఎంపీటీసీ లు మాజీ సర్పంచులు ఉపసర్పంచ్ లు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కొక్కుల జలంధర్ బుచ్చిరెడ్డి, యువకులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఇబ్రహీంపట్నం మే 02 (ప్రజామంటలు):
ఇబ్రహీంపట్నం మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జె.ఎన్. వెంకట్ ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెల్లి చేతి గుర్తుకు ఓటు వేసి జీవన్ రెడ్డి ని అత్యధిక మేజార్టితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



# హత్యా నిందితుడికే మళ్లీ పట్టంకడదామా



### వివేకాను చంపిదెవరో అందరికీ తెలుసు
### జగన్ హంతకుడికే అండగా ఉంటే ఎలా
### ప్రచారంలో వైఎస్ షర్మిల ప్రశ్నలు

కడప,మే2 (ప్రజా మంటలు):
ఎన్నికల ప్రచారంలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల దూసుకెళుతున్నారు. తన సోదరుడు, సీఎం జగన్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. పెద్దముడియం మండలం సుద్ధపల్లి గ్రామం నుంచి గురువారం ప్రచారం ప్రారంభించారు. రాముడికి లక్ష్మణుడు ఎలాగో తన తండ్రి వైఎస్ఆర్‌కు వివేకా అలా ఉండేవారని వివరించారు. హత్యా నిందితుడికి మళ్ళీ ఎందుకు పట్టం కట్టాలని వైఎస్.షర్మిల ప్రశ్నించారు. గురువారం కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎపిసిసి చీఫ్, కడప ఎంపి అభ్యర్థి వైఎస్ షర్మిలా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దముడియం మండలం సుద్ధపల్లి గ్రామం నుంచి ప్రచారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వైఎస్.షర్మిలా రెడ్డి మాట్లాడుతూ రాముడికి లక్ష్మణుడు ఎలాగో వైఎస్ఆర్ కి వివేకా అలా ఉండేవారని చెప్పారు. వివేకా చనిపోయి 5 ఏళ్లు అయ్యిందని.. ఆయన్ను చంపేశారు..హత్య చేశారు అని, గొడ్డలితో 7 సార్లు అతి క్రూరంగా నరికి హత్య చేశారని తెలిపారు. ఎముకలు, మెదడు బయటకు వచ్చేలా నరికి చంపారని, ఎవరు చంపారో అందరికీ తెలుసునని అన్నారు. సిబిఐ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. అవినాష్ రెడ్డి నిందితుడు అని అన్ని సాక్ష్యాలు ఉన్నాయన్నారు. ఇవి తాము చెబుతున్నది కాదు అని, సిబిఐ దగ్గర ఉన్న ఆధారాలు అని చెప్పారు. చంపించిన వారికి, చంపిన వారికి ఈరోజుకి శిక్ష లేదని, చనిపోయింది వైఎస్ఆర్ తమ్ముడు అని అన్నారు. హంతకులను కాపాడుతున్నది జగన్ మోహన్ రెడ్డి అని దుయ్యబట్టారు. అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాలని చూస్తే కర్నూల్ లో కర్ఫ్యూ పెట్టారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అరెస్ట్ కాకుండా జగన్ రెడ్డి అడ్డం పడ్డారని ఆరోపించారు. ఎందుకు హంతకులను వెనకేసుకు వస్తున్నారు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని షర్మిల అడిగారు. హత్య జరిగినప్పుడు సిబిఐ విచారణ కావాలని అడిగారనీ.. అధికారంలో వచ్చాక సిబిఐ విచారణ వద్దు అన్నారని ? సిబిఐ విచారణ అంటే జగన్ ఎందుకు భయపడుతున్నారు ? అని ప్రశ్నించారు. హత్యా నిందితుడికి మళ్ళీ ఎందుకు పట్టం కడుతున్నారు ? అని అడిగారు. అధికారం అడ్డుపెట్టా అవినాష్ రెడ్డిని కాపాడుతున్నారు ? ఇది అన్యాయం.. అక్రమం.. ఇది అధర్మం? అని అన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు తాను నిలబడ్డానన్నారు. తాను వైఎస్ఆర్ బిడ్డనని, దేనికి భయపడను అని, న్యాయం వైపు తాను నిలబడ్డానని షర్మిల స్పష్టం చేశారు.కొంగుచాచి న్యాయం అడుగుతున్నాం. మీరు న్యాయం వైపు నిలబడతారని అనుకుంటున్న. నేను మీ బలం, నేను మీ గొంతు. మీ బిడ్డగా ఇక్కడే ఉంటా. మీ కోసమే నా జీవితం అంకితం. న్యాయం కోసం ప్రతి ఒక్కరినీ ప్రార్థిస్తున్నా. దయచేసి తమకు న్యాయం చేయాలని ప్రజలను' వైఎస్ షర్మిల కోరారు.

## ప్రజ్వల్ లైంగిక కేసు దుమారం
## లుకౌట్ నోటీసులు జారీచేసిన సిట్

బెంగళూరు,మే2 (ప్రజా మంటలు):
లోక్‌సభ ఎన్నికల వేళ మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ కుమారుడు రేవణ్ణ, మనవడు ప్రజ్వల్‌లపై నమోదైన లైంగిక దౌర్జన్యం కేసు కర్ణాటక రాజకీయాల్లో పెను దుమారానికి దారితీసింది. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్).. విచారణకు హాజరవ్వాలని ఇటీవల వీరిద్దరికీ నోటీసులు జారీ చేసింది. అయితే, తనకు సమయం కావాలని ప్రజ్వల్ కోరారు. ఇందుకు తిరస్కరించిన సిట్ నేడు ఆయనపై లుక్‌అవుట్ నోటీసు జారీ చేసింది. హాసన సిట్టింగ్ ఎంపీగా ఉన్న ప్రజ్వల్ రేవణ్ణ.. ఈ కేసు వెలుగులోకి రాగానే దేశం విడిచి వెళ్లిపోయారు. ఈ కేసుపై తొలిసారిగా సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన.. విచారణకు హాజరయ్యేందుకు వారం రోజులు గడువు కావాలని కోరారు. వాస్తవాలు త్వరలోనే బయటపడతాయని అన్నారు. ఆయన అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. ఈ క్రమంలోనే లుక్‌అవుట్ నోటీసు ఇచ్చింది. దీంతో ప్రజ్వల్ దేశంలో అడుగుపెట్టగానే పోలీసులు కస్టడీలోకి తీసుకునే వీలు ఉంటుంది. ప్రస్తుతం ఆయన జర్మనీలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, విచారణకు సహకరిస్తానని తండ్రి హెచ్‌డీ రేవణ్ణ ఇప్పటికే వెల్లడించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా హాసన నుంచి పోటీ చేసిన ప్రజ్వల్‌పై ఇటీవల లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆయనకు సంబంధించినవిగా చెబుతున్న కొన్ని అభ్యంతరకర వీడియోలు వెలుగులోకి రావడంతో పాటు బాధిత మహిళల ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రజ్వల్, ఆయన తండ్రిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు నిమిత్తం కర్ణాటక ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. కాగా.. ప్రజ్వల్ పాస్‌పోర్టును రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నిన్న ప్రధాని మోదీకి లేఖ రాశారు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై అబద్ధపు ప్రచారాలు

### ప్రతిపక్షాల తీరును తప్పపట్టిన మంత్రి బొత్స

విశాఖపట్నం,మే2 (ప్రజా మంటలు):



ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై ఎటువంటి సందేహాలు వద్దని.. జిరాక్స్ పేపర్లు ఇస్తారు అనేది అబద్ధమన్నారు. భూ హక్కు దారులకు ప్రయోజనం కలిగేలా యాక్ట్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. దళారి వ్యవస్థ ఉండకూడదని యాక్ట్ తెస్తున్నామని చెప్పారు. ఎన్నికలు కోడ్ లేకపోతే తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోనే వారమన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రలకు సలహాలు, సూచనలు ఇచ్చిందన్నారు. ప్రజల ఆస్తులను మరింత రక్షణ కల్పించాలనేది సీఎం జగన్ ఆలోచన అని చెప్పుకొచ్చారు. వైసీపీ పథకాలను, మేనిఫెస్టో పేజీలను చంద్రబాబు కాఫీ కొట్టారని ఆరోపించారు. టీడీపీ మేనిఫెస్టో చెత్త బుట్టలో వేయడానికి తప్ప దేనికి పనికి రాదన్నారు. ఎన్డీయే మేనిఫెస్టోపై మోదీ, పురంధేశ్వరి బొమ్మలు ఏవి అని ప్రశ్నించారు. కూటమి పార్టీలే మేనిఫెస్టోను అంగీకరించ నప్పుడు రాష్ట్ర ప్రజలు ఎందుకు ఆమోదించాలన్నారు. మంచి పని చేస్తున్న సీఎం జగన్ ఫోటో సర్వే రాళ్ళ మీద వేస్తే తప్పేంటి? అని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.



# ప్రభుత్వ భవనాలకు రంగులు

### 2,300కోట్లు దుబారా చేసిన జగన్
### తోటపల్లి రిజర్వాయ్ మాత్రం నిర్లక్ష్యం
### పాలకొండ సభలో నిప్పులు చెరిగిన పవన్

పార్వతీపురం,మే2 (ప్రజా మంటలు):ప్రభుత్వ భవనాలకు వైకాపా రంగులు వేయడానికి రూ.1300 కోట్లు, తీసేయడానికి రూ.వెయ్యి కోట్లు ఖర్చు పెట్టారు. రంగుల పిచ్చిలో వైకాపా ప్రభుత్వం రూ.2,300 కోట్లు దుబారా చేసిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు. అందులో రూ.220 కోట్లు వెచ్చిస్తే తోటపల్లి రిజర్వాయర్ ఎడమ కాలువ పూర్తయ్యేదన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో నిర్వహించిన వారాహి విజయయాత్ర సభలో పవన్ ప్రసంగించారు. సిక్కోలు యువత భగభగ మండే నిప్పుకణికలు.. తెగించి పోరాడాలి. 1960లో బామిని మండలంలో జగన్ లాంటి దోపిడీదారుల దాష్టీకాలు తట్టుకోలేక ఉత్తరాంధ్ర ప్రజానీకం తిరగబడింది. ఆరోజులు మళ్లీ వస్తాయని జగన్‌కు చెప్పండి. గ్రామం.. సంగ్రామంగా మారడానికి ఎక్కువ సమయం పట్టదు. తప్పు జరిగినప్పుడు ఎదురించకపోతే మన భవిష్యత్తు దెబ్బతింటుంది. జై ఉత్తరాంధ్ర అంటే సరిపోదు.. అన్యాయం జరిగినప్పుడు తిరబడాలి.కూటమి ప్రభుత్వం వచ్చాక సీతంపేటలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పూర్తి చేస్తాం. వృద్ధాప్య పింఛను రూ.4వేలు ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. ప్రతి రైతుకు ఏటా రూ.20వేల పెట్టుబడి సాయం అందిస్తాం. సీపీఎస్ సమస్యకు ఏడాదిలోపు పరిష్కారం చూపుతాం. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందేలా చర్యలు తీసుకుంటాం. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తాం. వారి సంక్షేమ నిధికి రూ.కోటి విరాళం ఇస్తా. పంచాయతీలకు కేంద్ర నిధులు అందించే బాధ్యత తీసుకుంటాం. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తాం. పాలకొండలో పరిశ్రమలు, పెట్టుబడులు పెట్టే బాధ్యత తీసుకుంటాం' అని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

# ఏపీలో పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.14 కోట్లు
### మొత్తం 46 వేల 389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
### అవాంఛనీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు
### ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
### రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా



అమరావతి,మే2 (ప్రజా మంటలు):
ఏపీలో పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఒకే విడతలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేలా అన్ని రకాలా ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకో వచ్చన్నారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.14 కోట్లు ఉందని.. వీరి కోసం మొత్తం 46 వేల 389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన కేసుల్లో మొత్తం 864 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని తెలిపారు. జనవరి నుంచి ఈ రోజు వరకు 382 కోట్ల రూపాయలు సీజ్ చేశామని వివరించారు. రాష్ట్రంలో 14 నియోజకవర్గాల్లో పోలింగ్‌ను పూర్తిగా వెబ్ కాస్టింగ్ చేయడంతో పాటు అక్కడ భద్రతా కోసం ఎక్కువగా కేంద్ర బలగాలను వినియోగించబోతున్నామని తెలిపారు. ఏపీలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. అందులో పురుష ఓటర్లు 2,03,39,851 కాగా మహిళా ఓటర్లు 2,10,58,615 ఉన్నట్లు తెలిపారు. ఓటర్లు తమ పరిధిలోకి వచ్చిన ఎలాంటి కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన అంశాన్నైనా సివిజిల్ యాప్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. ఈ ప్రత్యేక యాప్ లో కంప్లైంట్ ఇచ్చిన గంటల వ్యవధిలో చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 65,707 మంది సర్వీసు ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1500 మంది ఓటర్లకు అవకాశం కల్పిస్తాం. ఓటర్ల సంఖ్య 1500 దాటితే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో 224 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల కోసం ఈసీకి ప్రతిపాదనలు పంపాం. సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 16,345 ఫిర్యాదులు అందాయి. డబ్బు, మద్యం పంపిణీపై 200 ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 10,403 ఫిర్యాదులు కచ్చితమైనవి కావడంతో పరిష్కరించాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 864 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఎన్నికల సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనల్లో ఇద్దరు మృతి చెందగా, 156 మందికి గాయాలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 150 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.203 కోట్ల సొత్తు సీజ్ చేశాం' అని సీఈవో తెలిపారు.

## వందశాతం మళ్లీ చంద్రబాబే ముఖ్యమంత్రి

### టిడిపి గెలుపు ఖాయమై పోయింది: జివి

గుంటూరు,మే2 (ప్రజా మంటలు):
తమ నేత చంద్రబాబును మళ్లీ తెచ్చుకోవాలన్న ఉద్దేశంతోనే ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారని, టిడిపిని నమ్మి కేసులకు సైతం జడవకుండా పోరాడుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు జివి ఆంజనేయులు అన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు బ్రహ్మాండమైన స్వీప్‌తో గెలుస్తారని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఐదేళ్ల పాటు చంద్రబాబు అద్భుత పాలన సాగించారని అన్నారు. అమరావతి నిర్మించకుండా జగన్ నమ్మక ద్రోహం చేశాడని విమర్శించారు. అయినా మొక్కవోని విశ్వాసంతో చంద్రబాబు ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపారని, అయితే జగన్ పాలనలో ఎపి వెనక్కి పోయిందని అన్నారు. జగన్‌లు టిడిపిని దెబ్బతీసేందుకు ఎన్ని కుట్రలు చేస్తున్నా..అంతిమ విజయం టిడిపిదేనని విమర్శించారు. ఎన్నికల్లో వీరి కుట్రలను ప్రజలు తిప్పికొడతారని జోస్యం చెప్పారు. ఈ ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమై పోయిందని అన్నారు. తెదేపాకు సానుకూల పరిస్థితులు వున్నాయని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు మరచిపోలేదని చెప్పారు. కేంద్ర సహకారం లేకపోయినా పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం చేపట్టారని, పరిశ్రమలు సైతం తీసుకొచ్చారని చెప్పారు. కానీ సిఎం జగన్ వచ్చాక ఇవన్నీ మాయం అయ్యాయని అన్నారు.

## జగన్‌పై ఇసి నిషేధం విధించాలి: ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మే2 (ప్రజా మంటలు):
సీఎం జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారని తెదేపా నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. చిలకలూరిపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'సీఎం జగన్ ప్రచారంపై ఈసీ తక్షణం నిషేధం విధించాలి. అబద్ధాలతో విపక్షాలపై ఆయన బురద చల్లుతున్నారు. రాష్ట్రంలో మహిళల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్‌ను అనరాని మాటలతో దూషిస్తున్నారు. తెలంగాణలో కేసీఆర్‌లాగే జగన్ ప్రచారంపైనా ఈసీ నిషేధం విధించాలి. ఆయన కోడ్ ఉల్లంఘనలపై ఈసీకి ఇప్పటికే ఫిర్యాదు చేశాం. స్థాయి దిగజారి వ్యక్తిగత జీవితాలపై కూడా జగన్ మాట్లాడుతున్నారు' అని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.

## నదుల అనుసంధానానికి కట్టుబడి ఉన్నాం: గడ్కరీ

పార్వతీపురం,మే2 (ప్రజా మంటలు):
ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా వెంకంపేటలో కూటమి అభ్యర్థుల తరఫున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. నదుల అనుసంధానానికి భాజపా కట్టుబడి ఉందని చెప్పారు. వీలున్న ప్రతి చోటా నీటిని సంరక్షించుకోవాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో 90 శాతం ప్రజలు పల్లెల్లోనే ఉండేవారని.. ఇప్పుడు 30 శాతం మంది నగరాలకు వలస వెళ్తున్నారన్నారు. దీంతో పల్లెల్లో సాగు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతోందని తెలిపారు. పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతికి రూ.లక్షల కోట్లు చెల్లిస్తున్నట్లు నితిన్ గడ్కరీ తెలిపారు.

## వైకాపా వస్తే మళ్లీ గొడ్డలిపెట్టే
## గంజాయి కావాలంటే జగన్ రావాలి

### రాయచోటి ప్రజాగళంలో చంద్రబాబు హెచ్చరిక

రాయచోటి,మే2 (ప్రజా మంటలు):



జగన్ రాజకీయాల్లో ఉంటే ప్రజల బతుకులు దిగజారుతాయని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. పట్టాదారు పాసు పుస్తకంపై జగన్ బొమ్మ పెట్టారు. ప్రజలకు భూములు జగన్ తాత, నాన్న ఇచ్చారా? ఆస్తి మీదా? జగన్‌దా? ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు తీసుకువస్తున్నారు. ఆ చట్టం అమలైతే మీ భూములు మీవి కావు. భూములకు సంబంధించి నకలు పత్రాలు మీకు ఇస్తారు. భూమి రికార్డులు మార్చినందువల్ల చేనేత కార్మికుడి కుటుంబం విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. వైకాపాకి ఓటు వేస్తే మీ ఊరికి కూడా గొడ్డలి వస్తుంది. జాబు రావాలంటే బాబు రావాలి. గంజాయి కావాలంటే జగన్ ఉండాలి. గెలుపు మనదే.. అభివృద్ధికి పునాదులు వేసుకుందాం. వైకాపా ఎన్నికల మ్యానిఫెస్టోలో 99శాతం హామీలు అమలు కాలేదు. కూటమి మ్యానిఫెస్టోలో దమ్ముంది. అన్ని వర్గాలవారికి న్యాయం చేశాం. సంపద సృష్టించి.. ప్రజలకు పంచడమే మా విధానం. అధికారంలోకి వచ్చిన వారంలో జగన్ సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. పీఆర్‌సీ ఇస్తామన్నారు. ఈ హామీలన్నీ ఏమయ్యాయి?' అని చంద్రబాబు ప్రశ్నించారు.

## వ్యతిరేకించే సిఎంలపై కుట్రలు

- ఇప్పుడు రేవంత్‌ను అరెస్ట్ చేస్తే మూడో సిఎం
- నిజానికి మోడీ, అమిత్‌షాలను ముందు అరెస్ట్ చేయాలి
- సిపిఐ నేత నారాయణ ఘాటు వ్యాఖ్యలు

ఖమ్మం,మే2 (ప్రజా మంటలు):
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఇప్పుడు అరెస్ట్ చేస్తేనే మంచిదని, అప్పుడు ముగ్గురు ముఖ్యమంత్రులు జైళ్లో ఉన్నట్లు అవుతుందని సీపీఐ అగ్రనేత నారాయణ వ్యాఖ్యానించారు. 'జార్ఖండ్ ముఖ్యమంత్రి, ఢిల్లీ ముఖ్యమంత్రి, ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిని కూడా జైళ్లో పెడితే మనకు మంచిదవుతుంది. బీజేపీకి అనుకూలంగా ఉన్న సీఎంలు దొంగలు అయినా వారు మంచివారే. కానీ వ్యతిరేకిస్తే మాత్రం వారిని జైలుకి పంపిస్తారు' అని నారాయణ మండిపడ్డారు. ఖమ్మంలోమాట్లాడుతూ నారాయణ ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని కూడా జైలుకి పంపించాలని మోదీ చూస్తున్నారని నారాయణ అన్నారు. దేశ ద్రోహం కింద మొదట అరెస్ట్ చేయాల్సి వస్తే మోడీని, రెండవ వ్యక్తిగా అమిత్ షాలను అరెస్ట్ చేయాలని నారాయణ మండిపడ్డారు. మరోవైపు కేసీఆర్‌పై కూడా మండిపడ్డారు. ' కేసీఆర్ మాట్లాడు తున్నాడు నామా నాగేశ్వరరావును మంత్రిని చేస్తాడంట. ఈయనకే దిక్కు లేదు నామాను మంత్రిని చేస్తాడట. నరేంద్ర మోదీ దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రతి కార్యకర్త మన అభ్యర్థి. కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించాలి' అని నారాయణ ఓటర్లను కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ ఉపన్యాసం చూస్తూనే ఉన్నామని, మోదీ మూడవసారి ప్రధాని అయ్యి, 400 సీట్లు వస్తే భారతదేశం ఇలా ఉండదని అన్నారు. పూర్తి హిందూ దేశంగా మారుతుందని విమర్శించారు. ఇక దేశంలో ముస్లింలు అనే వారు ఉండరని, మూడవసారి మోదీ పాలన అలా ఉంటుందని అన్నారు.

## పట్టణంలోని వివిద ప్రాంతాలలో ఇండ్లల్లో దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తుల అరెస్టు

### - 66,700 రూ.నగదు, 8 తులాల వెండి స్వాధీనం డిఎస్పీ రఘుచందర్



జగిత్యాల మే 2 (ప్రజా మంటలు ):గత కొన్ని రోజుల నుండి జగిత్యాల పట్టణంలోని వివిద ప్రాంతాలలో ఇండ్లల్లో దొంగతనానికి పాల్పడ్డ విబూది శేఖర్ మరియు గుమ్మాల వెంకటేష్ అనే ఇద్దరిని గురువారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో అదుపులోకి తీసుకుని విచారించి, వారినుండి 66,700 రూ.నగదు, 8 తులాల వెండి స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ రఘుచందర్ వెల్లడించారు. గురువారం రాత్రి 7-30 గంటల ప్రాంతంలో టౌన్ పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.సాయంత్రం 5 గంటల ప్రాంతంలో జగిత్యాల చిన్న కెనాల వద్ద జగిత్యాల టౌన్ పోలీస్ వారు వాహనాలు తనిఖీ చేస్తూండగా, ఆ సమయం లో అటువైపు వస్తున్న నిందితులు విబూది శేఖర్ మరియు గుమ్మాల వెంకటేష్ లు పోలీసులను చూసి పారిపోతూ ఉండగా...గమనించిన పోలీసులు వారిద్దరినీ పట్టుకొని విచారించడం జరిగిందని వివరించారు. మొత్తం ఏడు కేసులలో నేరం చేసినట్లు వారు నేరంలను ఒప్పుకోగా... విభూది శేఖర్ వద్ద నుండి 55,700/- మరియు వెంకటేష్ వద్ద నుండి 11,000/ రూపాయలు మరియు 8 తులాల వెండిని స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకుని విచారించి, అరెస్టు చేసి, కోర్టులో హాజరు పర్చడం జరిగిందని డిఎస్పీ రఘుచందర్ వెల్లడించారు.

# కేసీఆర్ పంథాలోనే రేవంత్

- అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు నీరుగార్చారు
- కల్లకుంట్ల కుటుంబాన్ని కాపాడుతున్నారు
- బీజేపీ నేత బండి సంజయ్ ఆరోపణలు

హైదరాబాద్ (ప్రజా మంటలు): ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరు గార్చిందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత, కరీంనగర్ ఎంపి అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ మాదిరిగానే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని



బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేశారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై అరెస్టులు, రిమాండ్‌లు అన్నీ జరిగాయని తెలిపారు. తీవ్రమైన ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నించారన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఇందులో కరీంనగర్ మంత్రి హస్తం ఉందన్నారు. అనేక ఆరోపణలపై సిట్‌లు వేయడం.. మూసివేయడం సాధారణంగా మారింది. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం. పెద్దల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్‌రావు చెప్పారు. ఇందులో నేను, రేవంత్‌రెడ్డి కూడా బాధితులమే. ఇదంతా అసెంబ్లీ ఎన్నికల నుంచి జరుగుతోంది. నా కుటుంబ సభ్యులు, సిబ్బంది ఫోన్లనూ ట్యాప్ చేశారు. ఇందులో హరీశ్‌రావు కూడా బాధితుడే. 317జీవో, టీఎస్‌పీఎస్సీ సమయంలో నన్ను అరెస్టు చేయడానికి కారణం ఫోన్ ట్యాపింగ్. దీంతో కేసీఆర్, కేటీఆర్‌కు సంబంధం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రజల ముందు వాస్తవాలను పెట్టడం లేదు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే దీనిపై విచారణ జరిపించాలి. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలి. సీబీఐకి ఇవ్వకపోతే ఈ కుంభకోణంతో హస్తం పార్టీకి సంబంధం ఉన్నట్లే' అని బండి సంజయ్ అన్నారు. వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని.. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగింది .. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం కరీంనగర్ లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబమిచ్చే సలహా సూచన లకు అనుగుణంగా సదరు మంత్రి పని చేస్తున్నారని.. కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని గుర్తు చేసారు. రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ కన్ఫెష సర్టి÷డ్ కాపీని బండి సంజయ్ మీడియాకు ప్రదర్శించారు. ఫోన్ ట్యాపింగ్ లో తాను, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన బాధితులమని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడింది, ఫాంహౌజ్ నుండి ధర్నా చౌక్ కు కేసీఆర్ గుంజుకొచ్చేలా చేశాననే కోపంతో నన్ను టార్గెట్ చేశారన్నారు. ఒక అధికారి నా వద్దకు వచ్చి నాతోపాటు మా కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లను ట్యాపింగ్ చేశారని చెప్పారని.. నేను వాడే సిమ్ కార్డును దూప్ సిమ్ తీసుకుని నా ఫోన్లన్నీ ట్యాప్ చేశారన్నారు. మా ఇంటి వద్దనున్న పెట్రోల్ బంక్ సమీపంలో, టెంపుల్ సమీపంలో వాహనాలను ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావు కరీంనగర్ లో మకాం వేసి మా ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ అసలు నిందితుడు, ప్రభాకర్ రావు వియ్యంకుడి ద్వారా ఈ తతంగమంతా నడిపారన్నారు. అసలు కథ ఏందంటే ప్రభాకర్ రావు వియ్యంకుడు అశోక్ రావు ద్వారానే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్థిక లావాదేవీలు నడిపిస్తున్నారని స్పష్టం చేసారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు టిక్కెట్ రావడానికి ప్రధాన కారకుడు ప్రభాకర్ రాన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు కాంగ్రెస్ కు సంబంధం లేదు.. ఆయన కార్యకర్త కానేకాదు... ఏనాడు ఉద్యమాల్లో పాల్గొనలేదు..అసెంబ్లీ ఎన్నికల నుండే రాజేందర్ రావును ప్రభాకర్ రావు తెర ముందుకు తీసుకొచ్చారన్నారు. కోట్ల రూపాయలు రాజేందర్ రావు ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు డబ్బులు ఇప్పించారని బండి సంజయ్ ?రోపించారు. రాష్ట్ర వ్యవహారాలు చూసే కాంగ్రెస్ నేతలకు కూడా కోట్ల రూపాయలు ముట్టజెప్పించారని.. కరీంనగర్ పార్లమెంట్ టిక్కెట్ వేరొకరు ఆశిస్తున్నప్పటికీ.. ఆయనకు సీఎంకు పూర్తి మద్దతు ఇచ్చినప్పటికీ ఈ తతంగం నడపడంవల్లే ఆయనకు టిక్కెట్ రాలేదన్నారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఈ విషయం తెలియదా? డబ్బులు ముట్టజెప్పారనే దీనిపై స్పందించడం లేదా? చెప్పాలన్నారు. కేసీఆర్ ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చిన తరువాత కూడా ఇప్పటి వరకు కేసీఆర్ పై చర్యలెందుకు తీసుకోలేదో చెప్పాలన్నారు.

## మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న చేపల లారీ - ఇద్దరు ఎపి వాసుల దుర్మరణం

తిరువనంతపురం, (ప్రజా మంటలు): నిర్లక్ష్యం డ్రైవింగ్ కారణంగా ఇద్దరి ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల తమ ప్రాణాలు కోల్పోవటమే కాకుండా ఎదుటివారి ప్రాణాలను కూడా బలి తీసుకుంటూ ఉంటారు. నిద్రమత్తులో డ్రైవింగ్ చేయటం వల్ల రెప్పపాటు కాలంలో ఘోర ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి. కేరళలో ఇలాంటి ఘటన చోటు చేసుకుంది. మెట్రో పిల్లర్ ను లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. కొచ్చిలోని ఆలువ ప్రాంతంలో చేపల లోడ్ తో వెళ్తున్న లారీ మెట్రో పిల్లర్ ను ఢీకొట్టడంతో ఏపీకి చెందిన ఇద్దరు మృతి చెందారు.లారీ ఎర్నాకులం నుండి వస్తున్నట్లుగా సమాచారం. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటమే ఈ ఘటనకు కారణంగా తెలుస్తోంది. లారీ మెట్రో పిల్లర్ ను ఢీకొన్న సమయంలో వెనుక వస్తున్న కారు లారీని ఢీకొని అందులోని గాయపడ్డాడు. ఈ ఘటనలో మృతి చెందిన వారిని మల్లి, హబీబ్ బాద్షాగా గుర్తించారు.

## కొండగట్టులో అనధికారికంగా సెక్యూరిటీ

### మాజీ ఇవో తదితరులకు కలెక్టర్ మెమో

జగిత్యాల,మే2 (ప్రజా మంటలు):జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న క్షేత్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా 11 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను నియమించి, జీతాలు చెల్లించిన విషయంపై కలెక్టర్ యాస్మిన్ భాష సీరియస్ అయ్యారు. సొసైటీ లేదా ఏజెన్సీల ద్వారా సెక్యూరిటీ గార్డుల సేవలను వినియోగించుకోవాల్సి ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోలేదు. ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండా సెక్యూరిటీ గార్డులను నియమించి 2023 ఏప్రిల్ నుంచి 2023 డిసెంబర్ దాకా జీతాలు చెల్లించారు. ఈ విషయాన్ని గుర్తించిన కలెక్టర్ యాస్మిన్‌భాష గతంలో ఈవోగా పనిచేసిన వెంకటేశంతో పాటు ఇద్దరు పర్యవేక్షకులకు మెమోలు జారీ చేశారు. అయితే ఈవోతోపాటు పర్యవేక్షకులు తమ వివరణ ఇచ్చినప్పటికీ సంతృప్తి చెందని కలెక్టర్, వారిపై చర్యలకు ఉపక్రమించారు. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ ఈ వ్యవహారానికి సంబంధించిన నివేదికను దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్‌కు ఇటీవలే పంపించారు. ఇప్పటికే ఆలయ నిధులను పక్కదారిపట్టిన విషయంలో పలువురి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా సెక్యూరిటీ గార్డుల వ్యవహారం బయటికిరావడం, చర్యలు తీసుకోవాలంటూ దేవాదాయ కమిషనర్‌కు కలెక్టర్ నివేదించడంతో ఆలయ ఉద్యోగుల్లో గుబులు మొదలైంది.

## నేటిరాత్రికి తిరిగి కెసిఆర్ బస్సు యాత్ర

రామగుండంలో రాత్రి 8గంటలకు రోడ్‌షో - నేటినుంచి వరుసగా ప్రచార షెడ్యూల్

హైదరాబాద్ (ప్రజా మంటలు): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం 8 గంటలకు ఈసీ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో గులాబీ బాస్ బస్సు యాత్రను బీఆర్ఎస్ శ్రేణులు రీషెడ్యూల్ చేశాయి. ఈ నెల 3వ తేదీన శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్ షో ముందు ప్రకటించిన విధంగానే యథావిధిగా కొనసాగనుంది. శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్.. పెద్దపల్లి జిల్లా రామగుండంలో రోడ్ షో నిర్వహిస్తారు. అనంతరం అక్కడే బస చేయనున్నారు. శనివారం సాయంత్రం మంచిర్యాలలో రోడ్ షో, 5వ తేదీన సాయంత్రం జగిత్యాలలో రోడ్ షో నిర్వహిస్తారు. 6వ తేదీన సాయంత్రం నిజామాబాద్ రోడ్ షో, 7వ తేదీన కామారెడ్డి రోడ్ షో.. అనంతరం మెదక్ లో రోడ్ షోలో పాల్గొంటారు. ఈ నెల 8వ తేదీన నర్సాపూర్ అనంతరం పటాన్ చెరులో రోడ్ షో నిర్వహిస్తారు. నెల 9న సాయంత్రం కరీంనగర్ లో గులాబీ బాస్ బస్సుయాత్ర, సాయంత్రం రోడ్ షో ఉంటుంది. 10వ తేదీన చివరి రోజు సిరిసిల్లలో రోడ్ షో అనంతరం సిద్ధిపేటలో బహిరంగ సభతో కేసీఆర్ బస్సు యాత్ర ముగియనుంది. కాగా, సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీపై అవమానకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గానూ కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించింది. ఏప్రిల్ 5న కేసీఆర్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ తో పాటు, తమ పార్టీ నేతలను ఉద్దేశించి అభ్యంతరకరంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత నిరంజన్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. అది ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ఈసీ.. కేసీఆర్ నుంచి సైతం వివరణ సేకరించింది. తెలంగాణ మాండలికాన్ని స్థానిక అధికారులు పూర్తిగా అర్థం చేసుకోలేకపోయారని ఆయన వివరణ ఇచ్చారు. దీనిపై సంతృప్తి చెందని ఈసీ.. గులాబీ బాస్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని భావించి చర్యలు తీసుకుంది. బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్ షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు ఈ నిషేధం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని స్పష్టం చేసింది. మహబూబాబాద్ పట్టణంలో ప్రచారంలో ఉండగా ఈసీ అధికారులు కేసీఆర్ బస్సు యాత్ర వద్దకు చేరుకుని నోటీసులు అందించగా.. ఈసీ సూచన మేరకు బుధవారం రాత్రి 8 గంటల ముందుగానే కేసీఆర్ ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలోని తన నివాసానికి వెళ్లిపోయారు. ఈసీ గడువు ముగిసిన అనంతరం శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత మళ్లీ బస్సు యాత్ర కొనసాగించనున్నారు.

## ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్

### - 9వరకు నామినేషన్ల స్వీకరణ

హైదరాబాద్ (ప్రజా మంటలు): వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్లు కూడా ప్రారంభమయ్యాయి. ఈ నెల 9 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసింది. మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. ఈ నెల 27న పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 5న ఓట్లు లెక్కించనున్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆమర తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈనేపథ్యంలో ఖమ్మం- వరంగల్-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమయింది. కాగా, ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఈ ఉపఎన్నికకు నల్లగొండ జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది. అభ్యర్థులు నల్లగొండ కలెక్టరేట్‌లో నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది.

## కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

కరీంనగర్,మే2 (ప్రజా మంటలు): హుజురాబాద్ బిఆర్ఎస్ ఎంఎల్ఎ పాడి కౌశిక్ రెడ్డిపై జమ్మికుంట పోలీసు స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. ఈ నెల 30న పాడి కౌశిక్ రెడ్డి ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడారనే ఫిర్యాదుతో కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత సదయ్య ఫిర్యాదు మేరకు జమ్మింకుట పోలీసులు కేసు నమోదు చేశారు. పాడి కౌశిక్ రెడ్డిపై కేసుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

## రేవంత్‌కు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి

### బల్మూరి వెంకట్ డిమాండ్



హైదరాబాద్ (ప్రజా మంటలు): మీరు అధికారం కోసం ఎంత ఆకలితో ఉన్నారో తెలంగాణ మొత్తానికి తెలుసని, తక్షణమే రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కెటిఆర్‌ను డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డికి ఏ నోటీసులు రాలేదని రాజకీయాల కోసం ఇదంతా చేస్తున్నారని మాజీ మంత్రి కెటిఆర్ చేసిన ఆరోపణలపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫైర్ అయ్యారు. అందుకు సంబంధించిన ఆధారాలు చూపెడుతూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ట్విట్టర్ వేదికగా కెటిఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రియమైన కెటిఆర్ దయచేసి కింద చూడండి, సిఎం రేవంత్ రెడ్డికి నోటీసులుఇచ్చినట్లు రాసిన పేపర్ క్లిప్ మీకు కనిపిస్తుందా అని ఆయన సూచించారు. అబద్దాలను ఉమ్మివేసి, నకిలీ సమాచారాన్ని వ్యాప్తి చేసే ముందు, ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కెటిఆర్ సూచించారు. అధికారం కోసం అంత ఆరాటపడకండి. మీరు అధికారం కోసం ఎంత ఆకలితో ఉన్నారో తెలంగాణ మొత్తానికి తెలుసని, తనపై తప్పుడు ప్రచారం చేసినందుకు మా ముఖ్యమంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

## తెలంగాణలో ట్రిబుల్ ఆర్ ట్యాక్స్

### రియల్టర్ల నుంచి నేరుగా వసూళ్లు - సిఎం రేవంత్‌పై బిజెపి నేత విమర్శలు

హైదరాబాద్ (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల తేదీ సమీపిస్తున్న వేళ అధికార కాంగ్రెస్, విపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఆరోపణలు ప్రత్యారోపణలు, విమర్శలు -ప్రతి విమర్శలతో తెలంగాణలో ఎన్నికల వాతావరణం రోజురోజుకీ వేడెక్కుతోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రియల్టర్లు, బిల్డర్ల నుంచి ఆర్ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంటే రాహుల్, రేవంత్ రియల్ ఎస్టేట్ దందా అంటూ ఎద్దేవా చేశారు. బిల్డర్లు, రియల్టర్ల నుంచి 6 వేల కోట్లు ట్యాక్స్ వసూలు చేసింది వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. బిల్డర్ల నుంచి నేరుగా డబ్బులే వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ డబ్బులను ఢిల్లీకి పంపుతున్నారని అన్నారు. ఇక్కడ వసూలు చేస్తున్న ట్యాక్స్‌ను చూసి బిల్డర్లు, రియల్టర్లు తెలంగాణకు రావాలంటేనే బయపడే పరిస్థితి నెలకొందన్నారు. త్వరలో రేవంత్ రెడ్డి వసూలు చేస్తున్న మరో ట్యాక్స్ బయటపెడుతానన్నారు. డికే శివకుమార్ బాటలో నడుస్తున్న రేవంత్ ఈ ఆరోపణలకు సమాధానం చెప్పాన్నారు.

## తెలంగాణలో అమిత్ షా, నడ్డాల పర్యటన

హైదరాబాద్ (ప్రజా మంటలు): ఈ నెల 5 న అమిత్ షా, 6న జెపి నడ్డా తెలంగాణలో పర్యటించనున్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రచార షెడ్యూల్‌ను బిజెపి విడుదల చేసింది. 5న ఉదయం 11:30 గంటలకు ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సిర్పూర్ కాగజ్‌నగర్ లో బహిరంగ సభలో అమిత్ షా పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30 గంటలకు నిజామాబాద్ పార్లమెంట్ నిజామాబాదులో బహిరంగ సభకు విచేస్తారు. సాయంత్రం 4 గంటలకు మల్కాజ్ గిరి లోక్ సభ ఎన్నికల ప్రచారంలో అమిత్‌షా పాల్గొననున్నారు. ఈ నెల 6న బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా 11 గంటలకు పెద్దపల్లిలో మధ్యాహ్నం 1గంటకు, భువనగిరిలో మధ్యాహ్నం 3.30 గంటలకు నల్గొండలో జరగనున్న బహిరంగ సభలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

## 6న తాండూరులో ప్రియాంక ప్రచారం

హైదరాబాద్ (ప్రజా మంటలు): ఎన్నికల ప్రచారం నిమిత్తం కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ తెలంగాణకు రానున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాన్ని అనుసరిస్తూ కాంగ్రెస్ కీలక నేతలతో రాష్ట్రంలో ప్రచారాన్ని నిర్వహిస్తోంది. అందులో భాగంగానే కాంగ్రెస్ కీలక నాయకురాలు ప్రియాంక గాంధీ తెలంగాణలో ప్రచారం చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే మే 6వ తేదీన తాండూరు పట్టణంలో భారీ సభను నిర్వహించేందుకు కాంగ్రెస్ చర్యలు చేపట్టింది. కాగా, ప్రియాంక గాంధీ వరుసగా 6, 7, 8 తేదీల్లో తెలంగాణలో పలు నియోజకవర్గాల్లో ప్రియాంకగాంధీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

## ఇండియా కూటమి అధికారంలోకి రావడం తథ్యం

**బిజెపి పాలి రాష్ట్రాల్లో ప్రభుత్వాల కూలడం ఖాయం**

**ఫిరాయింపులను అరికట్టేందుకు షెడ్యూల్ 10ని సవరిస్తాం**

**సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా వెల్లడి**



పనాజి,మే2 (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల తరువాత కేంద్రంలోకి ఒకసారి ఇండియా కూటమి అధికారం లోకి రాగానే బీజేపీ నేతృత్వం లోని 10 నుంచి 15 రాష్ట్రాల ప్రభుత్వాలు కూలిపోతాయని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా గురువారం జోస్యం చెప్పారు. బహుశా జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఇది జరుగుతుందన్నారు. అదే విధంగా పార్టీ ఫిరాయింపులను అరికట్టడానికి, ఫిరాయించిన వారిని అనర్హులను చేయడానికి వీలుగా రాజ్యాంగం లోని 10 వ షెడ్యూల్‌ను ఇండియా కూటమి సవరిస్తుందని చెప్పారు. దేశం మొత్తం మీద ఫిరాయింపులను పోత్రహిస్తూ ప్రజాస్వామ్యాన్ని బీజేపీ అపహాస్యం చేస్తోందని విమర్శించారు. గోవాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొనడానికి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వచ్చినప్పుడు ఫిరాయింపులను అరికట్టగలిగే రాజ్యాంగం లోని 10 వ షెడ్యూల్ గురించి ప్రశ్నించాలని మీడియాకు సూచించారు. కర్ణాటక ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక కేసు గురించి అడగ్గా ఇది ప్రపంచం మొత్తం మీద లైంగిక దాడి జరిగిన అతిపెద్ద కేసుగా పేర్కొన్నారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌తోసహా ప్రతి నాయకుడు దీన్ని ఖండించవలసిందేనని పేర్కొన్నారు. ' ప్రజ్వల్ పాస్‌పోర్టును రద్దు చేసి తిరిగి భారత్‌కు అతడిని రప్పించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే ' అని అన్నారు.

## ఎన్నికల వేళ ముమ్మరంగా తనిఖీలు

### నగరంలో భారీగా మద్యం పట్టివేత

హైదరాబాద్ (ప్రజా మంటలు): ఎన్నికల వేళ నగరంలో భారీగా మద్యం పట్టుబడింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం సరఫరాకు చెక్ పెట్టేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే నిబంధనలు అతిక్రమించి అక్రమంగా తరలిస్తున్న మద్యం పోలీసులకు చిక్కింది. తాజాగా దాదాపు నాలుగు వేల లీటర్ల మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. సైబరాబాద్ సీపీ



నిర్ధిష్టమైన సూచనల మేరకు సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో ఎస్‌వోటీ పోలీసులు, వివిధ పోలీసు స్టేషన్ల సిబందితో కలిసి నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిబంధనలు అతిక్రమించి రవాణా అవుతున్న 37 లక్షల విలువగల నాలుగువేల లీటర్స్ మద్యం పోలీసులకు చిక్కింది. మొత్తం మూడు ప్రాంతాల్లో మద్యంతో పాటు నగదును పోలీసులు పట్టుకున్నారు. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ. 21,53,470 విలువగల 2597.88 లీటర్ల మద్యం పట్టుబడింది. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పేట్ బషీరాబాద్ పీఎస్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ. 15,46,340 విలువగల 1916.2 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు. ఎస్‌వోటీ బాలానగర్ టీం, కేపీహెచ్‌బీ పోలీసులు రేడియంట్ మనీ లాజిస్టిక్ వాహనంలో నిబంధనలు అతిక్రమించి ఎటువంటి క్యూఆర్ కోడ్ లేకుండా తరలిస్తున్న రూ. 1,24,626 నగదును పోలీసులు పట్టుకున్నారు.

## అన్ని వర్గాలను ఆదుకున్న కెసిఆర్

### అభివృద్ధి బిఆర్ఎస్‌లోనే సాధ్యం: బాజిరెడ్డి



నిజామాబాద్,మే2 (ప్రజా మంటలు): బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత నాటి సిఎం కెసిఆర్‌దని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కానీ నాలుగు నెలలకే కాంగ్రెస్ మడత చుట్టేసిందని, అభివృద్ధి వెనక్కి పోయిందని అన్నారు. నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్‌దని బాజిరెడ్డి అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణలో మాత్రమే అన్నారు. గత పాలకులు 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. తెలంగాణలో కరువును పారదోలేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. దీంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి ఆధునిక జలాశయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అలాగే భూగర్భజలాలలు పెరిగాయన్నారు. రైతులకునీరు, రైతుబంధు సాయం వంటివి అందడం,ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంతో వారు సుఖంగా ఉన్నారని అన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రాకున్నా కెసిఆర్ ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టారని అన్నారు. దిగుబడి పెంచేందుకు రైతులు ఆధునిక పద్ధతులు అవలంబిం చేలా చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీటిని కొనసాగించడం లేదన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఆ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. పేదలు, రైతులకు సంక్షేమ పథకాలు పక్కాగా అందాయని గుర్తుచేశారు. రైతులకు వరికి రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ..ఇప్పుడు నోరెత్తడం లేదని విమర్శించారు. ప్రజలను అబద్దాలతో ఆగంచేసే కాంగ్రెస్, బీజేపీ కావాలా.. అభివృద్ధి చేసే బీఆర్ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించు కోవాలని సూచించారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com